

RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక







ప్రచురణ-హైదరాబాద్,వరంగల్ , రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :03 సంచిక :364 శుక్రవారం 27 మార్చి 2026 పేజీలు -8 వెల రూ 5-00




## ఘోర రోడ్డు ప్రమాదం..

### స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి..

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో 13 మంది మృతిచెందడం, 20 మందికి తీవ్రగాయాలు కావడంపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. నిర్మల్ నుంచి నెల్లూరు వైపు బస్సు వెళుతున్న నేపథ్యంలో మృతిచెందిన, గాయపడిన వారి వివరాలను తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి - మిగతా3లో

## గేమ్ ఛేంజర్ గా డీలిమిటేషన్

హైదరాబాద్, మార్చి 26:దేశంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ నియోజకవర్గాల పునర్విభజన చేసిన తర్వాతే వచ్చే ఎన్నికలు జరుగుతాయని కేంద్రం క్లారిటీ ఇస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన అనేది కేవలం భౌగోళిక సరిహద్దుల మార్పు మాత్రమే కాదు, అది రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేసే గేమ్ ఛేంజర్ . 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన, 2029 ఎన్నికల నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్న కేంద్ర ప్రభుత్వ యోచన ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్ 26 ప్రకారం సీట్ల పెంపుదల అంశం మళ్లీ తెరపైకి రావడంతో, ఏ ప్రాంతానికి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ పార్టీకి లబ్ధి చేకూరుతుంది? అనే విశ్లేషణలు మొదలయ్యాయి. పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ స్థానాల సంఖ్య ప్రస్తుతం ఉన్న 175 నుండి 225కు, తెలంగాణలో 119 నుండి 153కు పెరగాల్సి ఉంది. అంటే ఏపీలో అదనంగా 50 స్థానాలు, తెలంగాణలో 34 స్థానాలు కొత్తగా రానున్నాయి. అయితే, రిపోర్టుల ప్రకారం ప్రతి రాష్ట్రంలో 50 శాతం మేర సీట్లు పెరిగే



అవకాశం ఉందన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే ఏపీలో సీట్ల సంఖ్య 260 దాటవచ్చు, తెలంగాణలో 180కి చేరుకోవచ్చు. ఈ పెరుగుదల రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది కానుంది.తెలంగాణ విషయానికి వస్తే, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాల్లో అత్యధిక సీట్లు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్ వంటి నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య భారీగా - మిగతా3లో

## ఇవాళే కవిత పార్టీ ప్రకటన..



హైదరాబాద్, మార్చి 26:కల్వకుంట్ల కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. శ్రీరామనవమి సందర్భంగా పార్టీకి సంబంధించి ఆమె ప్రకటన చేయనున్నారని సంబంధిత వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ పేరును ఇప్పటికే తెలంగాణ ప్రజా జాగృతి అని ప్రకటించగా.. ఆ రోజునే జెండా, అజెండా విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీ నమోదు కోసం.. ఈసీకి దరఖాస్తు చేసుకున్న కవిత.. త్వరలోనే దాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు.తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ అవతరించనుంది. బీఆర్ఎస్ పార్టీ - మిగతా3లో

## కేసీఆర్, జగన్ ఫ్రెండ్ షిప్...

### గులాబీ గూటికి జీవన్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 26:తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పు వెలువరించినా.. ఈ వ్యవహారం మళ్లీ హైకోర్టుకు ఎక్కింది. స్పీకర్ నిర్ణయాన్ని రద్దు చేయాలంటూ.. పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా ఆ పిటిషన్లను స్వీకరించిన తెలంగాణ హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని.. తాజాగా ఏడుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చింది. ఇక ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు ఇవ్వడం గమనార్హం.తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి రావడం లేదు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. తన నిర్ణయాన్ని ఇటీవలె వెలువరించారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంటూ..



వారిపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లను అన్నింటినీ కొట్టిపారేశారు. అయితే ఈ వ్యవహారం అంతటితో ఆగడం లేదు. స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. - మిగతా3లో

## విద్యావైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత

### శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి....

హైదరాబాద్:ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే, నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి, అవసరమైతే మరిన్ని నిధులను సమకూర్చుతామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పేదల వైద్యానికి ఎక్కడా నిధుల కొరత లేకుండా ఇప్పటివరకు అత్యధికంగా నిధులు వెచ్చించినట్టు వివరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం గడిచిన 27 నెలల కాలంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓసీ రూపంలో అందించిన ఆర్థిక సహాయానికి సంబంధించిన గణాంకాలను శాసనసభ ముందు వివరించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని అనేక అంశాలను తెలిపారు. "రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే (రాజుజుజుూజ ూబతీజవఎ) లెక్కల ప్రకారం తెలంగాణలోని 1.15 కోటి కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయబోతున్నాం. పేదలకు జీవిత బీమాను అందించి పేదల్లో ధీమా కల్పించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ



పథకాన్ని ప్రవేశపెడుతున్నాం. ప్రజా ప్రభుత్వం - మిగతా3లో

## దావోస్ పర్యటన ద్వారా రూ.2.19 లక్షల కోట్లు

### పెట్టుబడులు వచ్చాయి: మంత్రి శ్రీధర్ బాబు

దావోస్ పర్యటన ద్వారా తెలంగాణ రాష్ట్రానికి రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రభుత్వం పెట్టుబడిదారులతో 44 ఎంవోయూలను



కుదుర్చుకుందని తెలిపారు. ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై శాసనసభలో విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలు, విమర్శలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తుంటే విపక్షాలు ఓర్వలేక విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం చేసే ఆరోపణలు రాష్ట్ర అభివృద్ధికి విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. దావోస్ పర్యటనలో కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ఒప్పందాల ద్వారా బహుళ ప్రయోజనాలు, పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయని అన్నారు.

## బండి సంజయ్ నోట... మోడీ పాట

హైదరాబాద్, మార్చి 26:కేంద్ర మంత్రి , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ రాజకీయ నాయకుడిగానే కాకుండా, తనలోని భక్తి భావాన్ని చాటుకుంటూ శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ నవమి శుభవేల అనే ప్రత్యేక గీతాన్నిఆలపించారు. సాధారణంగా రాజకీయ వేదికలపై ప్రత్యర్థులపై గర్జించే ఆయన, ఈ పాటలో ఎంతో శ్రద్ధతో, శ్రావ్యంగా పాడి అందరినీ ఆశ్చర్యపరిచారు. భగవాన్ శ్రీరాముని పట్ల తనకున్న అపారమైన భక్తిని ఈ పాట ద్వారా ఆయన వ్యక్తపరిచారు.ఈ పాట కేవలం ఒక భక్తి గీతం మాత్రమే కాకుండా, అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగిన చారిత్రక సందర్భాన్ని, కోట్లాది మంది భారతీయుల కల సాకారమైన తీరును కొనియాడుతూ సాగుతుంది. రాముని గుణగణాలను, ధర్మ రక్షణ కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ సాగే ఈ సాహిత్యం ఆకట్టుకుంటుంది. బండి సంజయ్ స్వయంగా పాడటంతో ఈ గీతం సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అయింది. సాంకేతికంగా ఈ పాటను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దారు. ప్రముఖ సంగీత దర్శకులు దీనికి స్వరకల్పన చేయగా, దృశ్యరూపంలో యోధ్య రామమందిర దృశ్యాలు, రామాయణ ఘట్టాలు , బండి సంజయ్ రికార్డింగ్ స్టూడియోలో పాడుతున్న దృశ్యాలను మిళితం చేశారు. రాజకీయాల్లో తీరిక లేకుండా ఉండే ఒక ప్రజాప్రతినిధి, పండుగ పూట ఇలాంటి ఒక సృజనాత్మక ప్రయత్నం చేయడం విశేషమని ఆయన అభిమానులు, నెటిజన్లు ప్రశంసలు



కురిపించారు.హిందూ ధర్మ ప్రచారం , సంస్కృతిని కాపాడటంలో బండి సంజయ్ ఎప్పుడూ ముందుంటారు. ఈ పాట ద్వారా ఆయన యువతకు , ప్రజలకు శ్రీరాముని ఆశయాలను గుర్తుచేస్తూ, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తి భావంతో - మిగతా3లో



## పెట్రోల్ బంకుల వద్ద కొనసాగుతున్న క్యూ

హైదరాబాద్, మార్చి 26:హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉదయం




మీకు మీ కుటుంబ సభ్యులకు
శ్రేయోభిలాషులకు పారకులకు ప్రకటన కర్తలకు
శ్రీరామనవమి శుభాకాంక్షలు


## సంపాదకీయం

# యుద్ధనౌకల్లో సైనిక తిరుగుబాట్లు!

ఇజ్రాయెల్ ఒత్తిడితో ఇరాన్‌పై కయ్యానికి కాలు దువ్విన అమెరికా పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. సుదీర్ఘ కాలం యుద్ధాన్ని కొనసాగించలేక, నిలిపివేయలేక అగ్రరాజ్యం సతమతమవుతున్నది. మిత్రదేశాల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంకటాన్ని ఎదుర్కొంటున్నది. బయట నుంచి వ్యతిరేకత సంగతి అటుంచితే, ఇప్పుడు సొంత సైన్యంలోనే తిరుగుబాటు మొదలైంది. అమెరికాకు చెందిన అతిపెద్ద యుద్ధనౌకను సొంత సైనికులే తగలబెట్టే స్థాయి ఉపద్రవం అమెరికాను ఆలోచనలో పడేసింది. అగ్రరాజ్యం, ప్రపంచ దేశాల పెద్దన్నగా పేరొంది, ఆధిపత్యంతో, సామ్రాజ్యవాద కాంక్షతో రగిలిపోయే అమెరికా పరువుపోయే పరిస్థితి వచ్చింది. అంతా నా ఇష్టం.. నేను చెప్పిందే శాసనం.. నా మనఃసాక్షికి మాత్రమే నేను జవాబుదారీ అంటూ విర్రవీగుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. ఇరాన్ యుద్ధంలో పాల్గొంటున్న నౌకాదళ సైనికులు తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ఇరాన్‌పై యుద్ధంలో కీలక పాత్ర పోషిస్తున్న అమెరికాకు చెందిన అతిపెద్ద యుద్ధనౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్‌లో మంటలు చెలరేగాయి. ఇది అగ్ని ప్రమాదం అని అమెరికా బయటకు చెప్తున్నది. కానీ ఈ మంటలు మామూలు మంటలు కాదని, సైనిక తిరుగుబాటు ఆగ్రహ జ్వాలలు అని విశ్వసనీయవర్గాల సమాచారం ఆధారంగా ప్రఖ్యాత మీడియా సంస్థలు కథనాలు వెలువరిస్తున్నాయి. అమెరికా నావికాదళ దర్యాప్తు సంస్థ కూడా నౌకలో జరిగిన ఘటనపై తిరుగుబాటు కోణంలో విచారణ చేపట్టింది. యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్, చమురు కొరత ఏర్పడింది. ధరలు భారీగా పెరిగిపోయి ఆర్థిక వ్యవస్థలు దుర్భరంగా మారాయి. దీనంతటికీ కారణమైన అమెరికా పట్ల చిరకాల మిత్రదేశాలు, గల్ఫ్ దేశాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. అంతేకాకుండా అగ్రరాజ్యానికి దూరం జరుగుతున్నాయి. ఇదంతా ప్రపంచ వ్యాప్తంగా అమెరికా ఎదుర్కొంటున్న పరిస్థితి. అంతేకాకుండా ఇప్పుడు సొంత సైన్యంలోనే తిరుగుబాటు మంటలు రగులుతున్నాయి. ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో నెలల తరబడి విధుల్లో ఉన్న సైనికులు విసిగివేసారిపోయారు. ఇదే సమయంలో యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్ యుద్ధనౌకలో అగ్నికీలలు ఎగిసిపడ్డ ఘటనలో కుట్ర కోణం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. సైనికులు ఇంటికి తిరిగి రావాలనే ఆలోచనలో ఇలాంటి చర్యకు పాల్పడి ఉండారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్‌లో అగ్నికీలలు ఎగిసిపడటం సైనిక తిరుగుబాటు అనేది కేవలం పుకారు లేదా ప్రచారం ఎంతమాత్రం కాదు. ఈ వ్యవహారంపై విశ్వసనీయ సమాచారం ఉన్నట్టుగా ది న్యూయార్క్ టైమ్స్, ఫస్ట్‌పోస్ట్, గ్రీక్‌సిటీ టైమ్స్ కథనాలు ప్రచురించాయి. ఇదే విషయంపై అమెరికా నావికాదళం స్పందిస్తూ మార్చి 12న యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగినట్టుగా నిర్ధారించింది. మంటలు ముందుగా నౌక పక్క భాగంలోని లాండ్రీలో మొదలయ్యాయని పేర్కొన్నది. మంటలు 30 గంటల పాటు కొనసాగాయని, మొత్తం 600 మంది సైనికులు నివసించే గదులు దగ్ధమయ్యాయని స్పష్టంచేసింది. అదేవిధంగా దట్టమైన పొగ వల్ల ఇద్దరు సైనికులు గాయపడ్డారని వెల్లడించింది. అమెరికాకు చెందిన యుద్ధనౌకలలో యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్ కొత్తది, ఖరీదైనది. దీని విలువ సుమారు 13 బిలియన్ డాలర్లు (రూ. 1.1లక్షల కోట్లు). అయితే మంటలు వ్యాపించడానికి ముందుగా గుర్తుతెలియని వ్యక్తులు వాక్యూమ్ టాయిలెట్స్‌ను టీషర్ట్స్, తాళ్లతో మూసివేసినట్టు తెలుస్తున్నది. దీంతో ప్రమాద తీవ్రత పెరిగిందని మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది శ్రమించాల్సి వచ్చిందని వివరించింది. అమెరికా నావికాదళ నేర దర్యాప్తు సంస్థ (ఎన్‌సీఐఎస్) కుట్ర కోణంలో విచారణ చేపట్టింది. నౌకను మరమ్మతుల కోసం గ్రీక్‌కు తీసుకెళ్లాల్సి ఉన్నట్టు అమెరికా నౌకాదళ అధికారులు చెప్తున్నారు. అమెరికా సైనికులు ఇరాన్‌పై ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ సన్నాహాలు జరుగుతున్నప్పటి నుంచి పది నెలలుగా నౌకలోనే ఉన్నారు. నిరంతర ఆజ్ఞలు, హోర్ముజ్ జలసంధి వద్ద క్షిపణి ముప్పు, విధులు పొడగించడం, సెలవులు లేకపోవడంతో సైనికులు తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ తతంగమంతా వదిలేసి ఇంటికి వెళ్లిపోదామనే ఉద్దేశంతో ఉన్నట్టు వాదన వినిపిస్తున్నది. ఇదే విషయంపై ఇరాన్ ప్రసార మాధ్యమాల్లో భయపడ్డ అమెరికన్లు సొంత యుద్ధనౌకను తగలబెట్టుకున్నారు అని కథనాలు ప్రసారమవుతున్నాయి. సైనికుల తీవ్ర అలసటే ప్రధాన కారణమని అమెరికా మీడియావర్గాల్లో వాదన వినిపిస్తున్నది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం గురించి భారతీయ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. ఇదంతా ఎక్కడో జరుగుతున్న పరిణామాలుగా చూడనక్కరలేదు. ఏ యుద్ధం వల్లనైతే అమెరికా సైనికులు అలసిపోయారో, అదే యుద్ధం మన దేశంలో చమురు, ఎల్పీజీ సిలిండర్ల సరఫరాపై ప్రభావం చూపుతుంది. భారత్ దిగుమతి చేసుకుంటున్న ఎల్పీజీలో 80-85% ఎల్పీజీ, చాలా వరకు ముడి చమురు, ఎల్ఎన్‌జీ గల్ఫ్ నుంచి హోర్ముజ్ జలసంధి మీదుగా దిగుమతి అవుతుంది. దిగుమతికి ఆటంకం ఏర్పడితే యుద్ధం ప్రభావం మన వంట గదులు, ప్రయాణాల మీద కూడా పడుతుంది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌పై అమెరికా దాడులు ప్రారంభించింది. ఇరాన్ అణు ఇంధన కేంద్రాలను ధ్వంసం చేసి, ఆ దేశ నాయకత్వాన్ని తొలగించాలనే లక్ష్యంతో రంగంలోకి దిగింది. గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్‌లో వేలాది మంది అమెరికా సైనికులు ఉన్నారు. కానీ యుద్ధం గురించి అమెరికా తమకు సమాచారం ఇవ్వలేదని ఆయా గల్ఫ్ దేశాలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నాయి. ఇదే నేపథ్యంలో ఇరాన్ జరిపిన క్షిపణి ప్రతిదాడులు గల్ఫ్ దేశాల భూభాగాలను తాకాయి. ఈ దాడుల నుంచి రక్షించుకునేందుకు గల్ఫ్ దేశాలు తమ సొంత రక్షణ వ్యవస్థలను వినియోగించుకోవాల్సి వచ్చింది. అమెరికా మాత్రం కేవలం ఇజ్రాయెల్‌ను రక్షించడంపైనే దృష్టి సారించింది. ఇప్పుడు చాలావరకు గల్ఫ్ దేశాలు ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నాయి. అమెరికా వైఖరి పట్ల ఫిర్యాదు చేస్తున్నాయి. అమెరికా తమను ఒంటరిని చేసి వదిలేసినట్టు చెప్పుకొంటున్నాయి. మరోవైపు యూరోపియన్ యూనియన్ మిత్ర దేశాలు కూడా దాడులు ఆపాలని, చర్చలు జరపాలని కోరుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా మిత్రబలం క్రమంగా తగ్గుతున్నది. విమాన వాహక నౌకలు అమెరికా సైనిక శక్తికి ప్రతీకలు. వీటిలో గెరాల్డ్ ఆర్.ఫోర్డ్ ఒక కీర్తి కిరీటం వంటిది. అణు ఇంధనంతో నడిచే ఈ యుద్ధనౌక 75 ఫైటర్ జెట్స్‌ను మోసుకెళ్తుంది. ఇందులో 5000 మంది నావికులు ఉంటారు. అమెరికా నిమిట్జ్ క్లాస్ యుద్ధనౌకలైన అబ్రహాం లింకన్, రొనాల్డ్ రీగన్ నౌకలను ఇరాన్ సమీపంలో దశాబ్దాలపాటు మోహరించింది. ఇటీవల మూడు యుద్ధనౌకలను పంపింది. తమను ఎవరూ ఏమీ చేయలేరని, ఓడించడం అసాధ్యమని బలం చాటుకోవడమే అమెరికా ఉద్దేశం. కానీ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్ కథనం మరో పాఠం చెప్తున్నది. యంత్రాలు ఎంత శక్తిమంతమైనవైనా, వాటిని నడిపే మనుషులు విసిగిపోతే వ్యవస్థ కుప్పకూలుతుంది. అలాగే అమెరికా సైనికులు బహిరంగంగా తిరుగుబాటు చేయకపోయినా నిశ్శబ్దంగా విధ్వంసానికి పాల్పడినట్టు తెలుస్తున్నది. దీంతో అమెరికా రక్షణ గోడకు ఒక చిల్లు పడిందని నిపుణులు అభివర్ణిస్తున్నారు. అమెరికా సైన్యంలో ఇలాంటి నిశ్శబ్ద తిరుగుబాట్లు ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా సుదీర్ఘ యుద్ధాలు జరుగుతున్నప్పుడు అగ్రరాజ్య సైన్యంలో తిరుగుబాట్లు జరిగాయి. 1960-70లలో వియత్నాం యుద్ధం సమయంలో అమెరికా సైనికులు అలసిపోయి, సొంత సైనిక అధికారులపైనే గ్రనేడ్స్ విసిరారు. 1969-72 మధ్య కాలంలో ఇలాంటి 904 ఘటనలు జరగగా 86 మంది అధికారులు మరణించారు. వియత్నాం యుద్ధం తర్వాత సుదీర్ఘమైన యుద్ధాలు ఉండబోవని, సైనికుల రొటేషన్ పద్ధతి అమలు చేస్తామని అమెరికా ప్రభుత్వం తమ సైన్యానికి చెప్పింది. కానీ మళ్లీ ఇరాక్, అఫ్గనిస్థాన్‌తో సుదీర్ఘ యుద్ధాలు జరిపింది. అమెరికా సైనికులు కొందరు ఆత్మహత్యలు చేసుకోగా, మరికొందరు పారిపోయారు. మళ్లీ ఇప్పుడు గెరాల్డ్ ఆర్.ఫోర్డ్‌లో చెలరేగిన మంటలు ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. యుద్ధంలో జరిగే ప్రాణనష్టాన్ని దేశాల నాయకత్వాలు మర్చిపోతే బలమైన సైన్యాలు, యుద్ధనౌకలు కూడా నిశ్శబ్దంగా తిరుగుబాటు చేస్తాయి.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి తండ్రి


# దశదినకర్మకు హాజరైన ప్రముఖులు..













**గూడూరు,అక్షర సవాల్ :** జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తండ్రి లచ్య నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారము దశదిన కార్యక్రమానికి.. తెలంగాణ జిల్లాల నుండి పలువురు ప్రముఖులు హాజరై ప్రరామర్శించారు. మానుకోట జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలోని తార్య తండాలో.. హుస్సేన్ నాయక్ నివాసం వద్ద లచ్చ నాయక్ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. హుస్సేన్ నాయక్ ను పరామర్శించిన వారిలో.. ఎంపీ ఈటెల రాజేందర్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ నాయకులు మాజీమంత్రి తిలావత్ అమర్ సింగ్, రాష్ట్ర కార్యదర్శి దుంగ్రో త్ కిషోర్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాదా వత్ బాలాజీ నాయక్,తేజావత్ భీముడు నాయక్, హనుమకొండ ఖమ్మం నల్గొండ జిల్లాల కలెక్టర్లు, వివిధ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు మాజీ ఎంపీలు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు

**97-98 టెన్త్ బ్యాచ్ పరామర్శ**

గూడూరు జడ్పీఎస్ఎస్ 97 98 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు.. హుస్సేన్ నాయక్ క్లాస్మేట్లు ఆయనను పరామర్శించారు. హుస్సేన్ ను పరామర్శించిన వారిలో... చీకటి కిరణ్ సింగారపు సతీష్ దేసు సురేష్ బాలాజీ నాయక్, నవీన్, రామచందర్, శ్రీపాల్ రెడ్డి, దేవేందర్, జగదీష్,కిర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాణం తీస్తున్న వేగం..



హైదరాబాద్, మార్చి 26:విశాలమైన రోడ్డు.. ఏమాత్రం గతుకులు ఉండవు. వేగంగా దూసుకుపోవచ్చు. ధ్వని వేగంతో సమానంగా వాహనాన్ని నడపవచ్చు. అందువల్లే చాలామంది బాహ్య వలయ రహదారి మీద ప్రయాణించడాన్ని ఆనందిస్తుంటారు. ఔటర్ కేవలం రోడ్డు మాదిరిగానే కాకుండా.. చుట్టూ వృక్షాలు.. పూల మొక్కలతో కనువిందు చేస్తూ ఉంటుంది. అందువల్లే ఆ ప్రకృతిని చూస్తూ చాలామంది వేగంతో వెళ్తూ ఉంటారు.ఔటర్ రింగ్ రోడ్డు మీద స్పీడోమీటర్లు ఉన్నప్పటికీ చాలామంది వేగాన్ని ఆస్వాదిస్తూ ముందుకు వెళ్తుంటారు. అందువల్ల ట్రాఫిక్ చలాన్లకు గురవుతూ ఉంటారు. ఆ మధ్య మహేష్ బాబు ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగంతో వెళ్లడంతో.. చలాన్ నమోదయింది. దీనిని బట్టి ఔటర్ రింగ్ రోడ్డు మీద సెలబ్రిటీలు.. ప్రజా ప్రతినిధులు ఏ స్థాయిలో ప్రయాణం సాగిస్తుంటారో అర్థం చేసుకోవచ్చు.ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్సీ అజహారుద్దీన్ కుమారుడు తన విలాసవంతమైన బైక్ మీద అవుటర్ రింగ్ రోడ్డు మీద ప్రయాణించాడు. మితిమీరిన వేగంతో ప్రయాణించడంతో ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదంలో అతడు దుర్మరణం చెందాడు. అప్పట్లో సినీ హీరో రాజశేఖర్ కారు కూడా ప్రమాదానికి గురైంది. దాని కారణం కూడా మితిమీరిన వేగమని తెలుస్తోంది. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఎమ్మెల్యేగా ఉన్న ఆమె ప్రయాణిస్తున్న కారు మితిమీరిన వేగంతో వెళ్లడంతో.. ప్రమాదం జరిగింది. అప్రమాదంలో లాస్య నందిత చనిపోయింది.ఇప్పుడు దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ఔటర్ రింగ్ రోడ్డు మీద ప్రయాణిస్తుండగా.. వారి వాహనం ప్రమాదానికి గురైంది. ఆగి ఉన్న డీసీఎంను ఢీకొట్టడంతో వారి ప్రయాణిస్తున్న కారు ధ్వంసం అయింది. మాగంటి గోపీనాథ్ ఇద్దరు కుమార్తెల్లో పెద్ద కుమార్తె అక్షర తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం ఆమె అత్యంత విషమ పరిస్థితిని ఎదుర్కొంటున్నది. గచ్చిబౌలి లోని ఏఐజి ఆసుపత్రిలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు.. ఔటర్ రింగ్ రోడ్డు మీద ప్రజాప్రతినిధులు ఇలా వరుసగా గాయపడడం లేదా మృతి చెందడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్న తీరు దిగ్భ్రాంతి కలిగిస్తోంది.

# బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన



హైదరాబాద్:బీసీ సబ్ ప్లాన్ అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్ల కార్డ్స్ తో నిరసన కు దిగారు. ఈ నిరసన కార్యక్రమంలెఓ మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, ఎమ్మెల్యేలు పాల్గోన్నారు.మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రతి వార్షిక బడ్జెట్ లో 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని చెప్పి మోసం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీ లను మోసం చేశారు. సిద్ధరామయ్యతో అబద్ధాలు చెప్పించి బీసీ ల ఓట్లు దండుకున్నారు. బీసీ సబ్ ప్లాన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాది 800 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని మోసం చేశారని ఆరోపించారు. రెండో ఏడాది 11 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి , 3 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే టైం వచ్చింది. రాబోయే రోజుల్లో బీసీజ లే కాంగ్రెస్ ప్రభుత్వంను బొంద పెడుతారు. లోకల్ బాడీ ఎలక్షన్ లో జనరల్ స్థానాల్లో బీసీ లు గెలిచారు, అది దేనికి సంకేతమో అర్థం చేసుకోవాలి. బీసీ విద్యార్థుల కోసం, దీజ గురుకులాలను పెద్ద ఎత్తున ఇచ్చిన ఘనత కేసీఆర్ ది. లింగయ్య యాదవ్ ను రాజ్యసభకు పంపించారు. అనేక మంది బీసీ నాయకులకు అత్యున్నత పదవులు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది. కుల వృత్తులను ప్రోత్సహించన ఘనత కేసీఆర్ ది. 9 షెడ్యూల్ లో చేర్చకుండా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మోసం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను బీసీ లు గమనిస్తూనే ఉన్నారు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టడం ఖాయయని అన్నారు.

# అరోగ్య శ్రీ బిల్లులు ఎప్పడు చెల్లిస్తారు

### హరీష్ రావు



హైదరాబాద్:ఆరోగ్య శ్రీ బిల్లులు గ్రీన్ ఛానెల్లో విడుదల చేస్తున్నామని అన్నారు.. కానీ విడుదల కావడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.గురువారం అయన అసెంబ్లీలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.5 లక్షలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 లక్షలు ఇస్తామని చెప్పారు. రూ.5 లక్షలు నుండి రూ.10 లక్షలు పెంచడం వల్ల రెండున్నర సంవత్సరాలలో కేవలం 496 మంది మాత్రమే లబ్ధి పొందారు. ఎందుకంటే కార్పొరేట్ ఆసుపత్రులు మేజర్ సర్జరీలకు ఆరోగ్యశ్రీ కింద ట్రీట్మెంట్ ఇవ్వడం లేదు.. దాని మీద రివ్యూ చేయండి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా ఆరోగ్య శ్రీ కింద రూ.5 లక్షల నుండి రూ.15 లక్షల వరకు 607 మందికి డబ్బులు విడుదల చేశాము.. కానీ మీరు 496 మందికే ఇచ్చారు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేస్తామని నోటీసులు ఇచ్చినా బిల్లులు రిలీజ్ కావడం లేదు. చిన్న చిన్న ఆసుపత్రులు మూతపడే పరిస్థితి నెలకొంది. దయచేసి ఆరోగ్యశ్రీ కింద పెండింగ్ బిల్స్ ఎన్ని ఉన్నాయో.. ఎప్పటిలోగా చెల్లిస్తారో మంత్రి గారు చెప్పాలని అన్నారు.

# హుస్సేన్ నాయక్ తండ్రి దశ దిన కర్మ కు హాజరైన బంజారా ప్రముఖులు...



మహబూబాబాద్, మార్చి 26 అక్షర సవాల్ : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తార్య తండ లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చు నాయక్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ముఖ్య నాయకులు బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఈసీ అనసూర్య జగరాం నాయక్, గబ్బర్ సింగ్, సీనియర్ జర్నలిస్ట్ భూక్య శ్రవణ్ కుమార్, బిక్షపతి, రాజేష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 1 నుంచి మూత పడనున్నచికెన్ షాపులు




హైదరాబాద్, మార్చి 26:ఇది మాంసం ప్రియులకు బ్యాడ్‌న్యూస్. ఎందుకంటే వచ్చే నెల 1 నుంచి రాష్ట్రంలో చికెన్ షాపులు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే కమీషన్, మార్జిన్ భారీగా తగ్గించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్.. ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఏప్రిల్ 1 నుంచి తెలంగాణ వ్యాప్తంగా చికెన్ షాప్‌లు మూతపడనున్నాయి.

దీనిపై పౌల్ట్రీ కంపెనీలు ఇప్పుడు ఏ విధంగా స్పందిస్తాయి అనేది తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.ప్రస్తుతం రాష్ట్రంలో చికెన్ ధరలు మండిపోతున్నాయి. కిలో చికెన్ ఏకంగా రూ.320 నుంచి రూ.370 వరకు విక్రయిస్తున్నారు. వేసవి కాలంలో కోళ్లు చనిపోవడం, ఇతర కారణాలతో చికెన్ ధరలు భారీగా పెరిగాయి. అదే సమయంలో కోడి గుడ్ల ధరలు మాత్రం భారీగా పడిపోయాయి. కొన్ని రోజుల క్రితం ఒక్క కోడి గుడ్డు రూ.8 వరకు అమ్మగా.. ఇప్పుడు వాటి ధరలు రూ.5కు దిగి వచ్చాయి. కానీ కోడి మాంసం ధరలు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయి. అయినా ఆదివారం వచ్చిందంటే చాలు.. ప్రతీ ఇంట్లో మాంసం తప్పకుండా ఉండాల్సిందే. అయితే మటన్ ధరలు ఏకంగా రూ.1000 ఉండటంతో.. సామాన్యులు చికెన్‌తో అడ్జస్ట్ అవుతున్నారు. కానీ ఇప్పుడు చికెన్ ధరలు కూడా పెరిగిపోవడంతో ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ తాజాగా మరో పిడుగు లాంటి నిర్ణయం తీసుకుంది. చికెన్ దుకాణాలకు ఇచ్చే మార్జిన్, కమీషన్‌ను పౌల్ట్రీ కంపెనీలు భారీగా తగ్గించడంతో వారు గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే పౌల్ట్రీ కంపెనీల నిర్ణయంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్‌లను మూసివేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 1వ తేదీ నుంచి తెలంగాణలో చికెన్ షాపులను బంద్ చేయాలని నిర్ణయించారు.ఏప్రిల్ 1 నుంచి చికెన్ దుకాణాలు బంద్ చేయడానికి సంబంధించి ఇప్పటికే హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పౌల్ట్రీ కంపెనీలు ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాల కారణంగా చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మార్జిన్, కమీషన్ పెంచే వరకు తాము చేస్తున్న పోరాటాన్ని ఆపేది లేదని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చికెన్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ.. అమ్మకం దారులకు వచ్చే లాభాలు మాత్రం భారీగా తగ్గిపోయాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. వేసవి కాలం, ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు.. ఆ భారం అంతా తమపైనే పడుతోందని చికెన్ షాప్ యజమానులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పౌల్ట్రీ కంపెనీలు వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు. లేకపోతే తాము చేస్తున్న నిరసనను కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు తీవ్రంగా హెచ్చరించారు

# హనుమకొండలో ఉద్రిక్త వాతావరణం...

### గిరిజన సంఘ నాయకుల అరెస్టులు



హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించాలని, రాష్ట్రంలోని పేద గిరిజన వర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పెండింగ్ స్కాలర్షిప్స్, రియాంబర్స్మెంట్, ఉద్యోగ నోటిఫికేషన్లు తక్షణమే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన గిరిజన సంఘాల కార్యకర్తలను కాకతీయ యూనివర్సిటి పోలీసులు, హనుమకొండ సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు.

## నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీలో తీవ్ర నీటి ఎద్దడి

నల్గొండ:నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ హాస్టళ్లలో గత నెల రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని విద్యార్థులు ఆందోళనకు దిగారు. పలుమార్లు యూనివర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తమ సమస్యను పట్టించుకునే పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. హాస్టళ్లలో నీళ్లు లేకపోవడంతో నెల రోజులుగా స్నానాలు కూడా చేయలేని పరిస్థితిలో వున్నామని అన్నారు.వెంటనే సమస్య పరిష్కారం చేయాలని తెల్లవారుజామున విద్యార్థులు హాస్టల్ వద్ద ఆందోళన కు దిగారు. స్పందించిన అధికారులు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయించారు. యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న కొత్త భవన నిర్మాణాలకు నీటిని మళ్లించడం వల్లే ఈ సమస్య తలెత్తిందని విద్యార్రదులు ఆరోపిస్తున్నారు.

# మళ్లీ మొదటికొచ్చిన ఎమ్మెల్యేల ఫిరాయింపుల కథ



హైదరాబాద్, మార్చి 26:తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పు వెలువరించినా.. ఈ వ్యవహారం మళ్లీ హైకోర్టుకు ఎక్కింది. స్పీకర్ నిర్ణయాన్ని రద్దు చేయాలంటూ.. పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా ఆ పిటిషన్లను స్వీకరించిన తెలంగాణ హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని.. తాజాగా ఏడుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చింది. ఇక ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు ఇవ్వడం గమనార్హం.తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి రావడం లేదు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. తన నిర్ణయాన్ని ఇటీవలె వెలువరించారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంటూ.. వారిపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లను అన్నింటినీ కొట్టిపారేశారు. అయితే ఈ వ్యవహారం అంతటితో ఆగడం లేదు. స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. మళ్లీ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.ఈ క్రమంలోనే పిటిషనర్లు చేసిన వాదనలను విన్న తెలంగాణ హైకోర్టు.. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తాజాగా నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు కూడా నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తాజాగా కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావులపై పిటిషన్‌లు దాఖలు అయ్యాయి.ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చింది. ఈ పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో పూర్తి అయిపోయింది అనుకున్న తెలంగాణ పార్టీ ఫిరాయింపుల కేసు మళ్లీ మొదటికి వచ్చింది.మరోవైపు.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు ఇటీవలె హైకోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు నోటీసులు ఇచ్చింది. దానం నాగేందర్.. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయినట్లు తెలిపారు. అయినప్పటికీ దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టేశారని.. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టేయాలని తన పిటిషన్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్ లో కల్తీల మయం



హైదరాబాద్ ప్రజలు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ మాఫీయా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. బుధవారం నగరం అంతటా నిర్వహించిన వరుస దాడుల్లో కుళ్లిన కోడిగుడ్లు, నిషేధిత రసాయనాలు వాడుతున్న బేకరీ కేంద్రాలు, అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ యూనిట్లను సీజ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మందిని అరెస్టు చేసి, భారీ మొత్తంలో కల్తీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.కల్తీ మాఫియా ఆగడాలు- అసలేం జరిగింది? హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో ప్రాణాంతక రసాయనాలను ఉపయోగిస్తూ ఆహార పదార్థాలను తయారు చేస్తున్న కేంద్రాలపై సిటీ టాస్క్ ఫోర్స్, ఫుడ్ అడల్టరేషన్ విభాగం అధికారులు మెరుపుదాడులు చేశారు. ఈ దాడుల్లో ప్రదానంగా చిన్న పిల్లలు ఇష్టంగా తినే బిస్కెట్లు, కేకులు మొదలు కొని ప్రతి వంటింట్లో వాడే అల్లం వెల్లుల్లి పేస్ట్ వరకు అన్నీ కల్తీ అవుతున్నట్టు అధికారులు గుర్తించారు. కాటేదాన్, రాజేంద్రనగర్, బేగంబజార్, అత్తాపూర్ వంటి ప్రాంతాల్లో సాగుతున్న ఈ అక్రమ దందాను అరికట్టేందుకు పోలీసులు ఏక కాలంలో దాడులు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో లక్షల రూపాయల విలువలైన నిల్వలు, యంత్రాలు సీజ్ చేశారు.

**కుళ్లిన కోడిగుడ్లుతో బేకరీ పదార్థాల తయారీ!**

కాటేదాన్ పరిధిలోని ఇంద్ర సొసైటీలో ఉన్న మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీలో జరుగుతున్న తయారీ విధానం అధికారులను విస్మయానికి గురి చేసింది. ఇక్కడ చిన్న పిల్లలు తినే డోనట్సస్, కేకులు, బిస్కెట్ల తయారీలో పచ్చిగా కుళ్లిపోయిన కోడిగుడ్లను వాడుతున్నట్టు గుర్తించారు. ఈ కేంద్రంలో సూపర్‌వైజర్ అఫ్రిదీ అన్సారీ, మేనేజ్ యాసిన్, ఖత్రేషన్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి ఈ కల్తీ వ్యాపారాన్ని నడుపుతున్నారు. వీరి వద్ద నుంచి కుళ్లిన కోడిగుడ్లు, పాడైపోయిన డోన్స్, కేకులు, డాల్డా, మిల్క్ పౌడర్, సోడియం బెంజోయెట్ , సోర్బిక్ యాసిడ్, పొటాషియం, సోర్బేట్, అమ్మోనియా సల్ఫేట్ వంటి ప్రమాదకర రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ రసాయనాలు మోతాదుకు మించి వాడటం వల్ల ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా పిల్లల నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని అధికారులు చెబుతున్నారు.యాసిడ్లతో అల్లం వెల్లుల్లి పేస్ట్ కల్తీ నిత్యం ఇంట్లో వాడే అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను కూడా ఓ బ్యాచ్ విషతుల్యం చేస్తున్నారు. రాజేంద్రనగర్, ఎంఎం పహాడీ ప్రాంతాల్లో డెక్కన్ ట్రేడర్స్ పేరుతో రెండు గోడౌన్లను నడుపుతున్న సోహెల్ చానియా, రహీమ్ చరానియా, అమిత్ చరానియాను పోలీసులు అరెస్టు చేశారు. వీరు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందాలనే ఉద్దేశంతో శాంటానిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సింథటిక్ ఫుడ్ కలర్లను వాడుతున్నారు. అల్లం, వెల్లుల్లి కంటే ఎక్కువగా వెల్లుల్లి పొట్టును కలిపి ఈగలు ముసురుతున్న అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో పేస్ట్ తయారు చేస్తున్నారు. సుమారు 70 క్వింటాళ్ల కల్తీ పేస్ట్‌ను, యాసిడ్ టిన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పేస్ట్‌ను నగరంలోని హోల్‌సేల్ దుకాణాలకు, క్యాటరింగ్ సర్వీస్‌లకు సరఫరా చేస్తున్నట్టు దర్యాప్తులో తేలింది.బ్రాండెడ్ పేరుతో నాసిరకం కొబ్బరి పొడి బేగం బజార్‌లో చేతక్ అనే ప్రముఖ బ్రాండ్ పేరుతో నాసిరకం కొబ్బరి పొడిని విక్రయిస్తున్న నకుల్ మరోటియా అనే వ్యక్తిని గోషామహల్ పోలీసులు అరెస్టు చేశారు. అతను కర్నాటక నుంచి అత్యంత తక్కువ ధరకు లభించే నాణ్యత లేని కొబ్బరి పొడిని తెచ్చి, బ్రాండెడ్ కవర్లో ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నాడు. సుమారు 21 లక్షల విలువై 8,300కిలోల కొబ్బరి పొడిని పోలీసులు సీజ్ చేశారు.

**నకిలీ ఐస్‌క్రీమ్ పార్లర్ల ఆగడాలు**

అత్తాపూర్‌లో జైబోలేనాథ్ అనే పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండానే ఐస్‌క్రీమ్ పార్లర్‌ను నిర్వహిస్తున్న కేంద్రంపై కూడా అధికారులు దాడులు చేశారు. అసలైన కంపెనీ పేరును వాడకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బసే రంగులు, తక్కువ నాణ్యత గల క్రీములో ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్నారు. అసలైన కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు చేయడంతో ఇద్దర్ని అరెస్టు చేశారు.

# కలెక్టర్ తనిఖీలో టీచర్ గైర్హాజరు..

### డీఈఓ సస్పెన్షన్ వేటు

**గీసుగొండ, మార్చి 26 అక్షర సవాల్:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన గీసుగొండ మండలం నందానాయక్ తండా ఎంపీపీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి) పి. శ్రీనివాస్‌పై జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) బి. రంగయ్య నాయుడు సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో సదరు ఉపాధ్యాయుడు విధులకు గైర్హాజరుగా ఉండటాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించారు. ప్రాథమిక విచారణలో విద్యార్థుల ఎఫ్.ఆర్.ఎస్ హాజరు నమోదు చేయకపోవడం, మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) బిల్లుల నిర్వహణలో అంగన్‌వాడీ టీచర్ ప్రమేయం ఉండటం వంటి అంశాలు బయటపడ్డాయి. అలాగే సమయపాలన పాటించకపోవడం, బాధ్యతాయుతమైన పనులను ఇతర సిబ్బందికి అప్పగించడం విద్యాశాఖ





నిబంధనలకు విరుద్ధమని డీఈఓ స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు--1991లోని రూల్--8 సబ్ రూల్ (1) ప్రకారం శ్రీనివాస్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమలులో ఉంటుందని, అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వదిలి వెళ్లకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండల విద్యాశాఖాధికారి సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.

## లచ్చు నాయక్ దశదినకర్మలో
# ఘన నివాళులు



**గూడూరు, మార్చి 26:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వచ్చుర్ల గ్రామంలో నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ ఉస్సేన్ నాయక్ తండ్రి లచ్చు నాయక్ దశదినకర్మ కార్యక్రమం గురువారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి హాజరై, లచ్చు నాయక్‌కు ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లచ్చు నాయక్ ఆధునిక భావాలు కలిగిన వ్యక్తి అని, సమాజంలో మంచి విలువలతో జీవించిన ఆదర్శవంతుడని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేసి, తన పిల్లలను విద్యావంతులను చేసి ఉన్నత స్థాయికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ డీఈ ఎట్టి వెంకన్న, స్టేట్ ట్రైబల్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు ఉదయ్ సింగ్, తుడుం దెబ్బ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పడిగా నాగేశ్వరరావు తదితరులు పాల్గొని లచ్చు నాయక్‌కు నివాళులు అర్పించారు.

## ఆత్మకూర్ చరిత్రను తిరగ రాస్తున్న
# సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు

### టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి

**అక్షర సవాల్//ఆత్మకూర్ :** ఆత్మకూర్ మండల కేంద్రంలో రోడ్లు సైతం కబ్జాకు గురికావడంతో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను చూసి న సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు సిమెంటు రోడ్డు వేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. గత 30 ఏళ్ల నుండి రోడ్డు లేని కాలనీలో సైతం ఎంతో రిస్క్ తీసుకొని కాంగ్రెస్ సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు సిమెంటు రోడ్డు దగ్గరి నుంచి వేయించడం అభినందనీయమని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి అన్నారు. ఆత్మకూర్ చరిత్రలో చిన్న అవార్డు రాని గ్రామాన్ని రాష్ట్రస్థాయికి ఉత్తమ



గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడంతోపాటు ఇప్పుడు జాతీయ స్థాయి అవార్డు అందుకునే విధంగా ఆదర్శంగా అభివృద్ధి చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. గ్రామాలలో పార్టీలు ముఖ్యం కాదు గ్రామ అభివృద్ధి ముఖ్యంగా తీసుకుని అభివృద్ధి చేస్తున్న పర్వతగిరి మహేశ్వరి రాజు ఎవరైనా అభినందించకుండా ఉండలేరన్నారు. ఈ సందర్భంగా నేను కూడా శాలువతో సత్కరించి అభినందించానని బయ్య స్వామి పేర్కొన్నారు. వార్డు మెంబర్లు తనుగుల సందీప్, భయ్యా కుమారస్వామి, టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## సెలున్ షాప్ యజమాని కి
# కాంగ్రెస్ నేత బెదిరింపులు..

### కొండా మురళీ అనచరుడి పై కేసు నమోదు..

**వరంగల్ క్రైమ్ , మార్చి 26 అక్షర సవాల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకుడు నవీన్ రాజ్ వారి కుమారులు సాత్విక్, సిద్ధిక్, శివ అనే యువకుడిపై మట్టే వాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. వరంగల్ ఎంజీ రోడ్డులో ఉన్న స్మార్ట్ సెలూన్ యజమాని కోడెపాక రాజేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఫిర్యాదుదారుడు తన సెలూన్ పక్కనే శివ వైన్ షాప్ తెరిచి తన వ్యాపారానికి అంతరాయం కలిగిస్తున్నాడని, అతను తన షాప్ షట్టర్లు తీసుకెళ్లాడని, వైన్ స్టాక్ నిల్వ చేయాలని బెదిరించాడని ఆరోపించారు. మార్చి 21న శివ, సాత్విక్, సిద్ధిక్ ఫిర్యాదుదారుడిపై దాడి చేసి, మానసిక హింసకు గురిచేసి, ప్రాణహాని బెదిరింపులు చేశారు.పోలీసులు ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదుదారుడు తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనకు సంబంధించి హరిబాబు, కరీమ్ సాక్షులుగా ఉండగా వారిని విచారణ అనంతరం కేసు నమోదు చేసి నట్లు సీఐ కరుణాకర్ పేర్కొన్నారు.

## ఆటో ప్రమాదంలో
## పదవ తరగతి విద్యార్థి మృతి

**గీసుగొండ, మార్చి 26 అక్షర సవాల్:** గీసుగొండ మండలం గొర్రెకుంట గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఆటో ప్రమాదంలో పదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థి గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం, గొర్రెకుంట గ్రామానికి చెందిన లాదేళ్ల అక్షయ్ (15) తన స్నేహితుడు లాదేళ్ల శశాంత్ కుమార్‌తో కలిసి మార్చి 25 ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఆటో (టీఎస్ 03 యూబి 2505)లో నీటి కోసం వెళ్లారు. అనంతరం బాత్రూం కోసం గొర్రెకుంట శివారు పోతరాజుపల్లి రోడ్డువైపు వెళ్లే సమయంలో అక్షయ్ ఆటోను నడపాలని తీసుకున్నాడు. అయితే అనుభవం లేకపోవడంతో ఒకేసారి గేర్లు మార్చి, అజాగ్రత్తగా మలుపు తిప్పడంతో ఆటో అదుపు తప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో అక్షయ్ తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా, శశాంత్ కుమార్ ఎడమ కాలుకు గాయమైంది. గాయపడిన వారిని వెంటనే ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అక్షయ్ అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గీసుగొండ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

# అంకితభావానికి అభినందనలు...

### కార్యదర్శులకు సన్మానం

**గీసుకొండ, మార్చి 26 అక్షర సవాల్:** గీసుకొండ మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించి, డిప్యుటేషన్‌పై ఇతర మండలాలకు వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులకు గురువారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెన్న. కృష్ణవేణి మాట్లాడుతూ, మండల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, వారు అందించిన సేవలు అమూల్యమని ప్రశంసించారు. తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో



కార్యదర్శులు నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో కార్యదర్శులు చూపిన అంకితభావం ఇతర ఉద్యోగులకు ఆదర్శమని పేర్కొన్నారు. వారు వెళ్లే చోట కూడా ఇదే నిబద్ధతతో సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డిప్యుటేషన్‌పై వెళ్తున్న కార్యదర్శులను అధికారులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కమలాకర్, ఏపీఓ చంద్రకాంత్, సిబ్బంది షాజహాన్, రవీందర్ రెడ్డి, ఇతర పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## గీసుగొండలో ఘనంగా
# కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు

**గీసుగొండ, మార్చి 26 అక్షర సవాల్:** తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ -- మురళిధర్ రావు దంపతుల కుమార్తె కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు గీసుగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. రాత్రి 8 గంటల ప్రాంతంలో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తరువాత ఊకల్ క్రాస్ వద్ద మరో కేక్ కట్ చేసి, బీహార్‌కు చెందిన కార్మికులకు బిర్యానీ పొట్లాలను పంపిణీ చేశారు.





ప్రజలతో కలసి ఆనందాన్ని పంచుకుంటూ నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గీసుగొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, రాంపూర్ సర్పంచ్ రడం భరత్, మనుగొండ సర్పంచ్ పేర్ల శ్రవణ్, సూర్య తండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర, దశ్రు తండా సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి తదితర ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొండా అభిమానులు భారీగా హాజరై కొండా సుష్మిత పటేల్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘన విజయాన్ని సాధించింది.

# మరణానికీ మించి మానవత్వం...

### ఆరుగురికి జీవం ఇచ్చిన యువకుడు
### భర్తను కోల్పోయిన వేళలోనే అవయవ దానానికి ముందుకొచ్చిన భార్య
### సమాజాన్ని కదిలిస్తున్న ఘటన



**వరంగల్, మార్చి 26 అక్షర సవాల్:** ఒక విషాదం... ఒక కుటుంబానికి తీరని నష్టం... కానీ అదే సమయంలో ఆరుగురి జీవితాల్లో వెలుగునింపిన అరుదైన మానవత్వం. వరంగల్ నగరంలోని గిర్మాజిపేటకు చెందిన పోలెపాక రాజు అనే యువకుడు మరణానంతరం కూడా జీవిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచాడు. ఇంటివద్ద జరిగిన ప్రమాదంలో బాత్రూమ్‌లో కాలుజారి తీవ్రంగా గాయపడిన రాజును అత్యవసరంగా హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్స్ కు తరలించారు. వైద్యులు ఎంతో శ్రమించినప్పటికీ, ఆయన బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించబడి మార్చి 25న కన్నుమూశారు.



ఇక్కడి నుంచి ప్రారంభమైంది ఒక అసాధారణ నిర్ణయం. భర్తను కోల్పోయిన బాధలో మునిగిపోయిన భార్య దౌడు ఉమ... గీసుకొండ గ్రామానికి చెందిన ఈ యువతి తన వ్యక్తిగత విషాదాన్ని పక్కనబెట్టి, సమాజం కోసం గొప్ప నిర్ణయం తీసుకుంది. భర్త అవయవాలను దానం చేయడానికి అంగీకరించింది. ఆమె నిర్ణయం వల్ల పోలెపాక రాజు అవయవాలు ఆరుగురికి ప్రాణాధారంగా మారాయి. మరణం ఒక ముగింపు కాదు... మరొకరికి జీవితం మొదలు కావచ్చని ఈ ఘటన స్పష్టంగా చెబుతోంది. ఈ సంఘటన కేవలం ఒక కుటుంబ కథ కాదు... ఇది మానవత్వం, త్యాగం, ఆశల కథ. దౌడు ఉమ చూపిన ధైర్యం, ఆమె విశాల హృదయం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తోంది. పోలెపాక రాజు పేరు ఇకపై కేవలం ఒక వ్యక్తిగా కాదు... ప్రాణదాతగా గుర్తుండిపోతుంది. మరణానికీ మించి మానవత్వం నిలుస్తుందని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

## విద్యార్థులు ప్రణాళికబద్ధంగా
# చదివితే లక్షాన్ని చేరుకోవచ్చు...

### వైస్ చాన్స్ లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు

**వరంగల్, అక్షర సవాల్ :** విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చునని, చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేలా విషయసేకరణ చేసి భద్రపరచాలని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. గురువారం హంటర్ రోడ్లోని జానపద గిరిజన విజ్ఞానపీఠాన్ని వీసీఆచార్య వెలుదండ నిత్యానందరావు సందర్శించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీసీఆచార్య వెలుదండ నిత్యానందరావు, కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు కెయూ బన్న అయిలయ్య పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ గతంలో పీఠంలో జరిగిన పరిశోధనలను మరియు పొందపర్చబడిన పరిశోధనాంశాలను డిజిటలైజేషన్ చేయాలని అందుకు సహకరిస్తానని అన్నారు. అలాగే ఈ విద్యాసంవత్సరానికి కొత్తకోర్సులను ప్రవేశపెట్టడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఆచార్య బన్న అయిలయ్య మాట్లాడుతూ పీఠానికి తనకు ఉన్న సంబంధాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులకు భాషా ప్రావీణ్యంపై, సాహిత్యంపై అవగాహన కల్పించారు. జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ వీసీ నిత్యానందరావు గారు విద్యార్థుల



కోరికమేరకు పీఠంలో తగిన సదుపాయాలు కల్పించారని అలాగే కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆమెర్ ఆలీఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. శ్రీమంతుల దామోదర్, డా. బాసాని సురేష్, డా. చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్బేరర్, సిద్దోజు సునంద, గెస్ట్ లెక్చరల్ డా. నోముల రాజు, డా. సిబ్బంది ఆంజనేయులు, ఆశోక్, సులోచన, కస్తూరిబాయి, పరిశోధకులు సోనబోయిన సతీష్, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గేమ్ ఛేంజర్ గా డీలిమిటేషన్

- మొదటి పేజీ తరువాయి

ఉంది. పునర్విభజన జరిగితే ఈ ఒక్కో నియోజకవర్గం రెండు లేదా మూడు కొత్త సీట్లుగా విడిపోయే ఛాన్స్ ఉంది. దీనివల్ల రాష్ట్ర రాజకీయం మరింతగా పట్టణ ప్రాంతాల ఓటర్లపై ఆధారపడే పరిస్థితి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో సీట్ల పెరుగుదల తక్కువగా ఉంటే, అధికార పీఠం దక్కించుకోవడంలో అర్బన్ ఓటింగ్ అత్యంత కీలకం కానుంది.ఏపీలో సీట్ల పెంపు ప్రాంతాల వారీగా తీవ్ర ప్రభావం చూపనుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో జనాభా సాంద్రత ఎక్కువగా ఉండటంతో, అక్కడ సీట్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు వంటి నగరాల పరిధిలో కొత్త నియోజకవర్గాలు పుట్టుకొస్తాయి. దీనికి భిన్నంగా రాయలసీమలో జనాభా పెరుగుదల రేటు తక్కువగా ఉండటంతో, అక్కడ సీట్ల సంఖ్య ఆశించిన స్థాయిలో పెరగకపోవచ్చు. ఇది అసెంబ్లీలో రాయలసీమ ప్రాంతం యొక్క రాజకీయ బలాన్ని కొంత తగ్గించే ప్రమాదం




ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.సీట్ల సంఖ్య పెరగడం వల్ల రాజకీయ పార్టీల్లో కొత్త తలనొప్పులు మొదలవుతాయి. నియోజకవర్గాల పరిధి తగ్గడం వల్ల స్థానిక నాయకత్వం బలం పెరుగుతుంది. పెద్ద నియోజకవర్గాల్లో ఇద్దరు ముగ్గురు బలమైన నేతలు ఉన్న చోట, సీట్ల పెంపు వల్ల గ్రూపు తగాదాలు తగ్గే అవకాశం ఉన్నా, కొత్తగా ఏర్పడే స్థానాల్లో తమ వర్గాన్ని నిలబెట్టుకునేందుకు అగ్రనేతలు పోటీ పడతారు. అలాగే, మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తే, పెరిగిన సీట్లలో అధిక భాగం మహిళలకు కేటాయించాల్సి ఉంటుంది. ఇది పురుష రాజకీయ నేతల ఆధిపత్యానికి గండి కొట్టే అంశం. 2011 జనాభాను ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల జనాభా నియంత్రణ పాటించిన ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందన్న ఆందోళన కూడా ఉంది. ఉదాహరణకు, అమరావతి లేదా విశాఖ వంటి ప్రాంతాల్లో గత దశాబ్ద కాలంలో జనాభా భారీగా పెరిగింది, కానీ 2011 లెక్కలనే వాడితే ఆ మార్పులు ప్రతిబింబించవు. అయినప్పటికీ, సీట్ల పెంపుదల వల్ల అసెంబ్లీలో ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, పాలన ప్రజలకు మరింత చేరువవుతుందన్నది సానుకూల అంశం. 2029 నాటికి జరగబోయే ఈ నియోజకవర్గాల పునర్విభజన తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త రాజకీయ శకానికి తెరతీయనుంది. ప్రాంతీయ బలాబలాలు, సామాజిక సమీకరణాలు , పార్టీల వ్యూహాలు అన్నీ కలిపి అధికార పార్టీలకు అడ్వాంటేజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఇవాళే కవిత పార్టీ ప్రకటన..

- మొదటి పేజీ తరువాయి

నుంచి బయటికి వచ్చిన కల్వకుంట్ల కవిత .. తెలంగాణ జాగృతి పేరుతో కొన్ని నెలలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొత్త పార్టీని పెట్టనున్నట్లు ఇప్పటికే స్వయంగా ప్రకటించిన కల్వకుంట్ల కవిత.. దానికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రకటించారు. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ వచ్చిన తర్వాత కూడా పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘానికి.. తమ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ నమోదు కోసం అప్లై చేసుకున్న కవిత.. ఈ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే త్వరలోనే పార్టీ ప్రకటన ఉంటుందని కవిత, ఆమె సన్నిహిత వర్గాలు చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీరామనవమి రోజున కల్వకుంట్ల కవిత కొత్త పార్టీని ప్రకటించనున్నట్లు తాజాగా సమాచారం అందుతోంది. ఈ నెల 27వ తేదీన ఉదయం 8



గంటలకు కల్వకుంట్ల కవిత.. తన కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించనున్నారని సంబంధిత వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. తన పార్టీకి తెలంగాణ ప్రజా జాగృతి అనే పేరును కవిత ఖరారు చేశారు. త్వరలోనే పార్టీ నమోదు ప్రక్రియ పూర్తి కానుండటంతో అధికారికంగా ప్రకటించాలని కవిత నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.మరోవైపు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ఇప్పటికే ఓ ఇంటర్వ్యూలో కవిత తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే తన మెట్టినిల్లు అయిన సిద్దిపేట నుంచే తన పార్టీ జెండా, గుర్తు, విధివిధానాలను కవిత వెల్లడించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.గాంధీజీ సర్వోదయ సిద్ధాంతం ప్రకారం.. సామాజిక తెలంగాణ సాధించడమే లక్ష్యంగా తమ పార్టీ పని చేయనున్నట్లు కవిత ఇప్పటికే ప్రకటించారు. ఇక తెలంగాణ యువతకు, ఉద్యమకారులకు తాను పెట్టబోయే పార్టీలో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కూడా కవిత వెల్లడించారు. అదే సమయంలో పార్టీని పెట్టే రోజునే.. కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

**జాతర రద్దీతో భారీగా పెరిగిన ఆదాయం**

**గీసుకొండ, మార్చి 26 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమం పారదర్శకంగా జరిగింది. ఇటీవల జరిగిన జాతర నేపథ్యంలో భక్తులు సమర్పించిన కానుకలను అధికారుల సమక్షంలో లెక్కించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు పాల్గొన్నారు. మొత్తం ప్రక్రియను సీసీ కెమెరాల నిఘాలో,



అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. జాతర సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటూ హుండీలో నగదు, బంగారం, వెండి వస్తువులను సమర్పించారు. గత లెక్కింపుతో పోలిస్తే ఈసారి జాతర రద్దీ కారణంగా ఆదాయం గణనీయంగా పెరిగినట్లు అధికారులు ప్రాథమికంగా తెలిపారు. ఖచ్చితమైన అంకెలను త్వరలో వెల్లడించనున్నారు. హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వినియోగిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. ఆలయ ఈఓ, చైర్మన్, అర్చకులు, సేవాదళ్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెనాల్టీ తప్పించుకోవాలంటే
# పన్నులు వెంటనే చెల్లించండి

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హనుమకొండ, మార్చి 26, అక్షర సవాల్ :** అంకిత భావంతో పనిచేసి పన్ను వసూళ్ల లక్ష్యాలను తప్పకుండా చేరుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో పన్ను వసూళ్ల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ వారీగా పన్ను వసూళ్ల స్థితిని సమీక్షించిన కలెక్టర్, ఈ నెల ముగియడానికి కేవలం నాలుగు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని, ఎలాంటి పన్ను రిబేట్ అవకాశాలు లేవని ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత బకాయిలతో పాటు పాత బకాయిలను కూడా పూర్తిస్థాయిలో వసూలు చేయాలని సూచించారు.పన్ను వసూళ్లలో ఎలాంటి




నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేసిన కలెక్టర్, ఈ నెల ముగిసే వరకు అధికారులు, సిబ్బంది పూర్తి సమయాన్ని కేటాయించి క్షేత్రస్థాయిలో గడపగడపకు వెళ్లి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ సమయంలో సెలవులకు అనుమతి లేదని తెలిపారు. ప్రజలు కూడా బాధ్యతగా స్పందించి, మిగిలి ఉన్న నాలుగు రోజుల్లో పన్నులు చెల్లించి పెనాల్టీ భారాన్ని తప్పించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిఎంహెచ్‌వో డా. రాజారెడ్డి, సిహెచ్‌వో రమేష్, డిప్యూటీ కమిషనర్లు సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, పన్నుల అధికారి రామకృష్ణ, ఆరో, ఆర్ ఐ, బిసి , వార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంకుల వద్ద కొనసాగుతున్న క్యూ

- మొదటి పేజీ తరువాయి

పెట్రోలు బంకుల వద్ద వాహనదారుల రద్దీ విపరీతంగా పెరిగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. మంగళవారం పలు బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ఆందోళనకు గురైన వాహనదారులు తమ ట్యాంక్ ఫుల్ చేయించుకునేందుకు బంకుల వద్దకు పోటెత్తారు. కూకట్పల్లి, ప్రగతినగర్, ఎర్రగడ్డ, సనత్నగర్, అమీర్పేట, సికింద్రాబాద్, బేగంపేట, ఖైరతాబాద్ వంటి ప్రధాన జంక్షన్లలో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి.అకస్మాత్తుగా పెరిగిన డిమాండ్ కారణంగా కొన్ని పెట్రోల్ బంకుల్లో స్టాక్ అయిపోయింది. దీంతో యాజమాన్యాలు 'నో స్టాక్' బోర్డులు ప్రదర్శించడంతో వాహనదారుల్లో మరింత ఆందోళన నెలకొంది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి చూడటం వల్ల ప్రధాన రహదారులపై ట్రాఫిక్ స్తంభించి పోయింది. చాలా మంది వినియోగదారులు ముందస్తు జాగ్రత్తగా క్యాన్లలో కూడా



ఇంధనాన్ని తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ పరిస్థితిపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందిస్తూ కీలక విజ్ఞప్తి చేశారు. పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వార్తలన్నీ కేవలం వదంతులు మాత్రమేనని, నగరంలో ఇంధన సరఫరాకు ఎలాంటి ఆటంకం లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దని, బంకుల వద్ద అనవసరంగా గుమిగూడటం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఇతర అధికారులు కూడా తెలిపారు. ప్రజలు సంయమనం పాటించాలని పోలీసులు కోరుతున్నారు.నగరవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ కొరత సామాన్యుడిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ముఖ్యంగా ఉప్పల్, మల్లాపూర్ వంటి ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు అకస్మాత్తుగా మూతపడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తుండటంతో, ఇది నిజమైన కొరతనా లేక ధరలు పెరుగుతాయన్న ఆశతో యజమానులు సృష్టిస్తున్న కృత్రిమ కొరతనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి బంకుల్లో తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు, ఎల్పీజీ గ్యాస్ కోసం ఆటో డ్రైవర్ల కష్టాలు వర్ణనాతీతం. లక్డీకాపూల్ వంటి రద్దీ ప్రాంతాల్లో వందలాది ఆటోలు కిలోమీటర్ల మేర క్యూ కట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. గంటల తరబడి నిరీక్షణతో ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతినడమే కాకుండా, ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. యుద్ధం కారణంగా సరఫరా దెబ్బతిందని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో తలెత్తిన ఈ ఇంధన సంక్షోభం సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తోంది.

## విద్యావైద్య రంగానికి
# అత్యధిక ప్రాధాన్యత..

- మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన తర్వాత 4,500 కోట్ల రూపాయలు పేదల వైద్యం కోసం ఖర్చు చేశాం. గడిచిన 27 నెలల కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) కింద 2046 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 2,400 కోట్లు మొత్తంగా 4,500 కోట్ల రూపాయలు పేదల వైద్యం కోసం ఖర్చు చేశాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి



6వ డిసెంబర్ 2023 వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా సగటున 52 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. అదే ఇప్పుడు ప్రజా ప్రభుత్వం సగటున ప్రతి నెలా 89 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వం బకాయిల భారాన్ని మాపై పెట్టింది. గత ప్రభుత్వం నుండి రాజీవ్ ఆరోగ్యశ్రీలో వారసత్వంగా వచ్చిన భారం ?600.27 కోట్లు. అందులో ప్రభుత్వ ఆసుపత్రులకు ?240.11 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు ?360.16 కోట్ల బకాయి ఉంది. ఆ భారాన్ని మోస్తూనే.. రాజీవ్ ఆరోగ్యశ్రీ ?5 లక్షల నుంచి ?10 లక్షలకు పెంచామని అన్నారు.

# కేసీఆర్, జగన్ ఫ్రెండ్ షిప్...

- మొదటి పేజీ తరువాయి

మళ్లీ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.ఈ క్రమంలోనే పిటిషనర్లు చేసిన వాదనలను విన్న తెలంగాణ హైకోర్టు.. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తాజాగా నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు కూడా నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఇదే



వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తాజాగా కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావులపై పిటిషన్‌లు దాఖలు అయ్యాయి.ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చింది. ఈ పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో పూర్తి అయిపోయింది అనుకున్న తెలంగాణ పార్టీ ఫిరాయింపుల కేసు మళ్లీ మొదటికి వచ్చింది.మరోవైపు.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు ఇటీవలె హైకోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు నోటీసులు ఇచ్చింది. దానం నాగేందర్.. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయినట్లు తెలిపారు. అయినప్పటికీ దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టేశారని.. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టేయాలని తన పిటిషన్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..



- మొదటి పేజీ తరువాయి

వివరాలు సేకరించాలని ఆజ్ఞాపించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ సీఎస్ సాయిప్రసాద్‌తో ఆయన మాట్లాడారు. ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా, ఇవాళ(గురువారం) తెల్లవారుజామున తెలంగాణ రాష్ట్రం నిర్మల్ నుంచి ఏపీలోని నెల్లూరు వైపునకు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్దకు రాగానే కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్, హరికృష్ణ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఒక్కసారిగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమవ్వగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మార్కాపురం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, సవిత, రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు సహా పలువురు స్పందించారు.

# బండి సంజయ్ నోట... మోడీ పాట

- మొదటి పేజీ తరువాయి

కూడిన ఈ ప్రయత్నం ఆయన వ్యక్తిత్వంలోని మరో కోణాన్ని ప్రజలకు పరిచయం చేసింది అయితే బండి సంజయ్ ఇలా పాట పాడటం ఇదే మొదటి సారి కాదు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ కోసం ఒక ప్రత్యేక గీతాన్ని ఆలపించారు. నమో నమో నరేంద్ర మోదీ.. పలుకుతున్నది యువత నాడీ అంటూ సాగే ఈ పాటలో ఆయన స్వయంగా గొంతు



కలపడం అప్పట్లో విశేషంగా నిలిచింది. ప్రధానిపై తనకున్న అచంచలమైన భక్తిని, గౌరవాన్ని ఈ పాట ద్వారా వ్యక్తం చేస్తూ, దేశాభివృద్ధిలో మోదీ పోషిస్తున్న పాత్రను, భరతజాతి ఆకాంక్షలను ఈ సాహిత్యంలో పొందుపరిచారు.



# ఈ సమస్యలున్న వారు బొప్పాయిని తినొద్దు

బొప్పాయి ఆరోగ్యానికి, ముఖ్యంగా మలబద్ధకం వంటి సమస్యలకు చాలా మేలు చేస్తుంది. అయితే, బొప్పాయికి శరీరాన్ని వేడి చేసే గుణం ఉంది. కడుపు సమస్యలకు అరటిపండ్లు, బొప్పాయి వంటి పండ్లను తినడం చాలా మంచిది. బొప్పాయిలో పాపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది.. ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అందువల్ల, మలబద్ధకంతో బాధపడేవారు బొప్పాయి తినాలని సలహా ఇస్తారు. ఇది ఆరోగ్యానికి అనేక ఇతర విధాలుగా కూడా మేలు చేస్తుంది. అయితే, బొప్పాయికి శరీరాన్ని వేడి చేసే గుణం ఉంది. కావున.. వేసవి కాలంలో బొప్పాయి పండును తినవచ్చా? దీనిని వేసవిలో తినడం సురక్షితమేనా, లేదా దాని వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందా అని చాలా మంది సందేహం వ్యక్తంచేస్తుంటారు. ఎందుకంటే, ఈ సమయంలో శరీరాన్ని చల్లబరచడానికి, చల్లదనాన్నిచ్చే గుణం ఉన్న పండ్లను తినమని సిఫార్సు చేస్తారు. కాబట్టి, వేసవిలో బొప్పాయి తినవచ్చా? లేదా? దీని గురించి ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు..? మీరట్‌కు చెందిన డైటీషియన్ అయేషా పర్వీన్ వివరించిన ప్రకారం.. బొప్పాయిని తేలికపాటి వేడినిచ్చేదిగా పరిగణించినప్పటికీ, ముఖ్యంగా పండినప్పుడు తింటే అది చల్లదనాన్ని కూడా ఇస్తుంది. వేసవిలో బొప్పాయి తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది, ఎందుకంటే ఇందులో అధిక నీటి శాతం ఉంటుంది.. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి, వడదెబ్బ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. బొప్పాయి జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. బొప్పాయిలోని ఎంజైమ్‌లు కడుపును శుభ్రపరచడంలో సహాయపడతాయి. ఇది చర్మం కాంతివంతంగా ఉండటానికి కూడా దోహపడుతుంది. బొప్పాయిలో కేలరీలు తక్కువగా, పీచుపదార్థం ఎక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది ఒక మంచి ఎంపిక. బొప్పాయికి శరీరాన్ని వేడి చేసే గుణం ఉందని, దీనిని అధిక పరిమాణంలో తీసుకుంటే కొంతమందిలో ఎసిడిటీ గ్యాస్‌కు కారణం కావచ్చని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బొప్పాయిని తినే ముందు వైద్యుడిని సంప్రదించాలి. వేసవిలో బొప్పాయిని మజ్జిగ, పెరుగు, దోసకాయ వంటి చల్లని ఆహారాలతో కలిపి తీసుకోవడం కూడా మంచిది. ఇది శరీరంలోని వేడిని తగ్గించి, సమతుల్యతను కాపాడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం ప్రయోజనకరం.. కానీ బొప్పాయి పడని వారు లేదా కడుపులో మంటగా అనిపించేవారు వెంటనే దానిని తినడం మానేయాలి. ఎసిడిటీ లేదా గుండెల్లో మంటతో బాధపడేవారు ఖాళీ కడుపుతో బొప్పాయి తినకూడదు. వేసవిలో బొప్పాయి తినడం మంచిదే, కానీ దానిని పరిమిత పరిమాణంలో, సరైన పద్ధతిలో తీసుకోవాలని సూచిస్తున్నారు. అయితే.. ఏదైనా సమస్యతో బాధపడుతుంటే.. వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# మట్టికుండ నీటితో.. ఇన్‌డైజెషన్ ప్రాబ్లమ్స్‌కు చెక్



మట్టి కుండలో నీరు నిల్వ చేయడం వల్ల అది కేవలం చల్లబడటమే కాకుండా, నీటి నాణ్యత కూడా పెరుగుతుంది. మట్టిలో ఉండే సహజ సిద్ధమైన ఖనిజ లవణాలు నీటిలోకి చేరి, మన శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ సమతుల్యతను కాపాడతాయి. ఎలక్ట్రానిక్ వస్తువులైన ఫ్రిజ్, వాటర్ ప్యూరిఫైర్ల కంటే ప్రకృతి సిద్ధమైన మట్టి కుండ నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు. ఈ వేసవిలో మీ ఇంట్లో ఒక మట్టి కుండను ఏర్పాటు చేసుకుని, చల్లని, ఆరోగ్యకరమైన నీటిని తాగమని సూచిస్తున్నారు నిపుణులు. వేసవి కాలం రాగానే భానుడి భగభగలు మొదలవుతాయి. ఈ సమయంలో మన శరీరానికి నీటి అవసరం చాలా ఎక్కువ. ఎండల నుండి ఉపశమనం పొందడానికి చాలామంది ఫ్రిజ్‌లోని చల్లటి నీటిని తాగడానికి ఆసక్తి చూపుతారు. అయితే, ఫ్రిజ్ నీటి వల్ల గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీనికి విరుద్ధంగా, మన పూర్వీకుల కాలం నుండి వస్తున్న 'మట్టి కుండ' నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మట్టి కుండను 'పేదవాడి ఫ్రిజ్' అని పిలిచినప్పటికీ, అందులోని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అమూల్యమైనవి. మట్టి కుండకు ఉండే సూక్ష్మ రంధ్రాలు నీటిని సహజంగా వడపోస్తాయి. ఇది నీటిలోని మలినాలను తొలగించడమే కాకుండా, హానికరమైన బ్యాక్టీరియాను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఫ్రిజ్ నీటిలా కాకుండా, కుండ నీరు బయటి ఉష్ణోగ్రతకు అనుగుణంగా చల్లబడుతుంది, దీనివల్ల శ్వాసకోశ సమస్యలు లేదా జలుబు చేసే ప్రమాదం ఉండదు.మట్టి కుండ నీరు తాగడం వల్ల తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.ఈ నీరు శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచుతుంది. వేసవిలో ఎండల వల్ల కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి, వడదెబ్బ నుండి రక్షించుకోవడానికి ఇది ఒక అద్భుత ఔషధం. మట్టిలో ఉండే విటమిన్లు, మినరల్స్ నీటిలో కలవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వేసవిలో చెమట వల్ల వచ్చే చర్మ సమస్యలను, జిడ్డును తగ్గించడంలో కుండ నీరు సహకరిస్తుంది.మట్టిలో ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఎనర్జీ ఉంటుంది. ఎండలో తిరగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అయినప్పుడు, కుండ నీరు తాగితే శరీరంలో ఎలక్ట్రోలైట్స్ స్థాయిలు వెంటనే పెరుగుతాయి. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది.

# ద్రాక్ష తింటే ఒంట్లో జరిగేది ఇదే!



ఎరుపు, ఆకుపచ్చ, నలుపు.. ఇలా ద్రాక్షలోని మూడు రకాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, వాటి ప్రయోజనాల విషయానికి వస్తే దాదాపు అన్నింటిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇవి వాపును తగ్గించి, కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. ద్రాక్షలో విటమిన్లు సి, కె ఉంటాయి. ఇవి ఫైబర్‌కు కూడా మంచి మూలం. వేసవి కాలంలో ఆరోగ్యానికి మేలు చేసే పండ్లను విరివిగా తింటారు. అవి మీ శరీరాన్ని తేమగా, తాజాగా ఉంచుతాయి. ఇలాంటి అద్భుతమైన జ్యూసీ పండ్లలో ద్రాక్ష ఒకటి. అనేక రంగులలో లభించే ద్రాక్షలు తీపిగా, పలుపుగా ఉంటాయి.. నలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగు ద్రాక్ష.. మూడు కూడా పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. అందుకే.. వీటిని తినాలని చెబుతున్నారు డైటీషియన్లు.. ద్రాక్షలను వైన్ తయారీలో కూడా ఉపయోగిస్తారు. ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు (రెస్వెరాట్రాల్).. ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాపర్, ఫోలేట్, విటమిన్లు సి, ఎ, కె, బి వంటి ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు ఉన్నాయి.. రోగనిరోధక వ్యవస్థ కోసం ? ద్రాక్షలో విటమిన్ సి, విటమిన్ బి6, ఐరన్ ఉంటాయి. ఈ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. అందువల్ల, మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవడానికి ద్రాక్షను రెగ్యులర్ గా తినవచ్చు.మలబద్ధకాన్ని నివారిస్తుంది: ద్రాక్షలో పీచుపదార్థం బాగా ఉంటుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అలసటను ఎదుర్కోవడానికి: ద్రాక్షలో విటమిన్లు, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, రాగి ఉంటాయి. ఇవి మీ శరీరానికి శక్తిని అందించి, అలసటను తగ్గించడంలో సహాయపడతాయి. కళ్ళకు మేలు: ద్రాక్షలో ఉండే పాలిఫెనాల్స్ ? రెస్వెరాట్రాల్, మాక్యులర్ డీజెనరేషన్, ఆక్సిడేటివ్ స్ట్రెస్, వాపు, శుక్లాలు వంటి కంటి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. ద్రాక్షను తినడం అంధత్వాన్ని నివారించడంలో కూడా సహాయపడవచ్చు. అందువల్ల, కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ద్రాక్షను తినవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..రక్తంలో చక్కెర నియంత్రణ : మధుమేహం ఉన్నవారికి ద్రాక్షపండ్లు కూడా మేలు చేస్తాయి. వాటికి మధుమేహ నిరోధక గుణాలు ఉన్నాయి.. అవి రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి.కొలెస్ట్రాల్ తగ్గించుకోవడానికి : మీరు ద్రాక్షపండ్లను తినడం ద్వారా కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. ద్రాక్ష రసంలో ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. ఎముకలను బలపరుస్తుంది: ద్రాక్షలో రాగి, ఐరన్, మాంగనీస్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలపరిచి, బోలు ఎముకల వ్యాధి (ఆస్టియోపొరోసిస్) ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

# ఉసిరి వీరికి విషంతో సమానం!



ఆరోగ్య స్పృహ ఉన్నవారు చాలా మంది తమ ఉదయాన్ని గ్లాసుడు ఉసిరి రసంతో ప్రారంభిస్తారు. ఆయుర్వేదంలో ఉసిరితో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లకు నిలయమైన ఈ పండు, రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అయితే కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉసిరి తీసుకోవడం ప్రాణాంతకమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఉసిరి సాధారణంగా చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. కానీ ఇప్పటికే తక్కువ రక్త చక్కెర స్థాయిలు (హైపోగ్లైసీమియా) ఉన్నవారు దీనిని ఎక్కువగా తింటే ప్రమాదంలో పడతారు. ముఖ్యంగా మధుమేహం కోసం మందులు తీసుకుంటున్న వారికి చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడం తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది.ఉసిరిలో పొటాషియం, ఆక్సలేట్ పుష్కలంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలు ఉన్నవారికి లేదా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్నవారికి ఈ పండు చాలా ప్రమాదకరం. ఆక్సలేట్ రాళ్లు ఏర్పడే ధోరణిని మరింత పెంచుతుంది. ఇది పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. అలాగే శస్త్రచికిత్స జరిగినవారు లేదా జరగబోయేవారు ఉసిరికాయకు దూరంగా ఉండటం ఉత్తమం. ఉసిరికాయ రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుందని అధ్యయనాలు వెల్లడించాయి. దీని ఫలితంగా శస్త్రచికిత్స సమయంలో అధిక రక్తస్రావం అయ్యే ప్రమాదం పెరుగుతుంది. వైద్యుల ప్రకారం ఏదైనా శస్త్రచికిత్సకు కనీసం రెండు వారాల ముందు ఉసిరికాయ తినడం మానేయాలి.ఉసిరి పుల్లగా, ఆమ్ల స్వభావం కలిగి ఉంటుంది. గుండెల్లో మంట లేదా జీర్ణాశయ సమస్యలతో బాధపడేవారు ఖాళీ కడుపుతో ఉసిరి తినడం వల్ల అసౌకర్యం పెరుగుతుంది. ఇందులో ఉండే పీచుపదార్థం జీర్ణక్రియకు సహాయపడినప్పటికీ, కడుపులో పుండ్లతో బాధపడేవారికి దీనిలోని అధిక ఆమ్లం బాధాకరంగా ఉంటుంది. ఉసిరి కాలేయాన్ని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. కానీ దీనిని అల్లం లేదా మిరియాలతో కలిపి తీసుకోవడం వల్ల కాలేయ ఎంజైమ్‌లపై అదనపు ఒత్తిడి పడుతుంది. దీర్ఘకాలంలో ఇది కాలేయ పనితీరును తగ్గించగలదని నిపుణులు భావిస్తున్నారు.

# బాహుబలి, ఆర్ఆర్ఆర్ రికార్డ్స్ బ్రేక్..



ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర 'ధురంధర్ 2' సినిమా సంచలనాలు సృష్టిస్తోంది. బీభత్సమైన అంచనాలతో బరిలోకి దిగిన ఈ మూవీ ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోని బీ,సీ సెంటర్లలోనూ హవా చూపిస్తుండటం ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యపరుస్తోంది. మొదటి రోజు నుంచి వందల కోట్ల వసూళ్లు సాధిస్తున్న ఈ చిత్రం ఇప్పుడు తొలి వీకెండ్ పూర్తయ్యేసరికి ఊహించని రికార్డులు సొంతం చేసుకుంది. ఇంతకీ నాలుగు రోజుల కలెక్షన్స్ ఎన్ని కోట్లు వచ్చాయంటే? తొలి వీకెండ్ పూర్తయ్యేసరికి 'ధురంధర్ 2' చిత్రానికి రూ.750 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఆదివారం ఒక్కరోజే కేవలం మన దేశంలోనే రూ.115 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదో రికార్డ్. ఇప్పటివరకు వీకెండ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'పుష్ప 2' రూ.762 కోట్లతో అగ్రస్థానంలో ఉండగా.. దీని తర్వాతి స్థానంలోకి 'ధురంధర్ 2' వెళ్లింది. ఈ క్రమంలోనే బాహుబలి 2 (రూ.591 కోట్లు), ఆర్ఆర్ఆర్ (రూ.470 కోట్లు), కల్కి 2898 ఏడీ (రూ.500 కోట్లు) తదితర రికార్డులు బ్రేక్ చేసింది. మరోవైపు బాలీవుడ్‌లోనూ ఇప్పటివరకు షారుఖ్ ఖాన్ 'పఠాన్' పేరిట రూ.287 కోట్ల కలెక్షన్స్ రికార్డ్ ఉంది. దీన్ని 'ధురంధర్ 2' అధిగమించడంతో పాటు సరికొత్త ఘనత సాధించింది. చూస్తుంటే ఇప్పుడప్పుడే ఈ చిత్ర రచ్చ ఆగేలా లేదు. తొలి వారం పూర్తయ్యేసరికి రూ.1000 కోట్లు సాధించడం పక్కా అనిపిస్తుంది. అలానే రూ.2000 కోట్ల మార్క్‌ని కూడా త్వరలోనే అందుకునే అవకాశముందని విశ్లేషకులు మాట్లాడుకుంటున్నారు.



# ముంబై స్లమ్స్‌లో విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన'..!

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.



# 'తెరచాప' ట్రైలర్ రిలీజ్

అనన్య క్రియేషన్స్ బ్యానర్‌పై కైలాష్ దుర్గం నిర్మాతగా తీస్తున్న సినిమా 'తెరచాప'. జోయల్ జార్జ్ దర్శకత్వం వహించారు. నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు హీరోహీరోయిన్లుగా నటించారు. రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ తదితరులు ఇతర పాత్రలు చేశారు. ప్రజల్ క్రిష్, ఎం.ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. విడుదల తేది దగ్గరవుతున్న సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. తెరచాప ట్రైలర్ చూస్తుంటే సముద్రతీరంలో జరిగే ఒక ఊరి కథలా అనిపిస్తుంది. ఊరంటే మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలుతో పాటు రాజకీయాలు, భేద భావాలు ఉండడమూ సహజమే. అలాంటి పరిస్థితుల మధ్య ఒక యువకుడు తన ఊరిలో ఉన్న పరిస్థితులపై ఎలా పోరాడాడు? అనేదే స్టోరీ.



# మైక్రో ఫైనాన్స్ మోసాలపై సింగర్ మంగ్లీ క్లారిటీ

**నా పేరుతో డబ్బులు వసూలు చేస్తే నమ్మొద్దు..**

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి ఎలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, "నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వారి ఫైనాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ వీడియోలు, ఫైనాన్స్ వ్యవహారాలకు తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ఆమె మరోసారి క్లియర్ చేశారు. నా ప్రొఫెషనల్ ఈవెంట్స్ తప్ప నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు. ఎవ్వరైనా నా పేరు చెప్పి డబ్బులు అడిగితే దయచేసి నమ్మకండి. అలాంటి మోసాలకు గురైన వారికి న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరుతున్నాను అని మంగ్లీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనతో, మంగ్లీ పేరును వాడుకొని జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉంది. ఇకపై ఇలాంటి ఘటనలపై జాగ్రత్తగా ఉండాలని ఆమె అభిమానులకు సూచించారు.ఇక ఇదిలా ఉంటే ఇటీవల మంగ్లీ పాన్-ఇండియా చిత్రం ఖఃణ: ది డెవిల్ సినిమా కోసం ఒక పాట పాడింది. 'సర్కే చునర్ తేరి సర్కే' పాటలో డబుల్ మీనింగ్ లిరిక్స్ ఉన్నాయనే ఆరోపణలతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.ఈ క్రమంలో మంగ్లీ సోషల్ మీడియాలో స్పందిస్తూ... 'ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ ఈ పాటను తొలగించాం. అనుకోకుండా జరిగిన పొరపాటుకు హృదయపూర్వక క్షమాపణలు' అని తెలిపారు.వీశీజఖవం

## బిజినెస్

### ఎయిర్‌లైన్స్‌కు లిక్విడిటీ మద్దతు ఇచ్చే అవకాశం



పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతుండటం, పెరుగుతున్న ఇంధన ధరల వల్ల కార్యకలాపాల అంతరాయాలు విమానయాన రంగాన్ని ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విమానయాన సంస్థలకు లిక్విడిటీ మద్దతు ఇవ్వాలని భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం పన్ను ఉపశమన అవకాశాలను కూడా పరిశీలిస్తోందని, ఈ సమస్యపై చర్చించడానికి రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతుందని వెల్లడించారు. ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి విమానయాన సంస్థలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. పశ్చిమాసియా, పాకిస్తాన్ గగనతలాలు మూసివేత కారణంగా ఫ్లైట్ రూట్లు పెరిగాయి. దీనివల్ల నిర్వహణ ఖర్చులూ పెరిగాయి. ప్రధానంగా ఇంధన ఖర్చులు ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నాయి. విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ వాటా దాదాపు 40 శాతం ఉంటుంది. దీంతో ఇటీవలి వీటి పెరుగుదల లాభాల మార్జిన్‌లను గణనీయంగా ప్రభావితం చేశాయి. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ జెట్ ఫ్యూయల్ మానిటర్ ప్రకారం, 2026, మార్చి నాటికి ఈ ప్రాంతంలో జెట్ ఫ్యూయల్ ధరలు 85 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి.

### ఒక్క మార్చిలోనే
### రూ. 93 వేల కోట్ల ఎఫ్‌పీఐలు వెనక్కి



భారత కరెన్సీ రూపాయి క్రమం తప్పకుండా రికార్డు స్థాయి కనిష్టాలకు బలహీనపడుతుండటం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు భారీగా నిధులు వెనక్కి తీసుకెళ్తున్నారు. వీటితో పాటు పెరుగుతున్న ముడిచమురు ధరలు దేశ మౌలిక సదుపాయాలకు ముప్పుగా పరిణమించాయి. దీని ఫలితంగా స్టాక్ మార్కెట్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) షేర్ల అమ్మకాలు ఈ నెలలో రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఎన్ఎస్‌డీఎల్, బీఎస్ఈ సంయుక్త డేటా ప్రకారం, ఈ నెలలో ఇప్పటివరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు కేవలం స్టాక్ మార్కెట్ల నుంచే రూ. 93,698 కోట్లను ఉపసంహరించుకున్నారు. ఎన్ఎస్‌డీఎల్ ప్రకారం, ఇది 2024, అక్టోబర్‌లో నమోదైన రూ. 94,017 కోట్లకు అత్యంత చేరువగా ఉంది. దీంతో 2026లో మొత్తం ఎఫ్‌పీఐ నిధుల ఉపసంహరణ దాదాపు రూ. 1.10 లక్ష కోట్ల మార్కును అధిగమించింది. ఫిబ్రవరిలో 17 నెలల గరిష్ట స్థాయి అయిన రూ. 22,615 కోట్ల భారీ నిధుల ప్రవాహం నమోదైన తర్వాత, పెట్టుబడిదారుల సెంటిమెంట్‌లో వచ్చిన తీవ్రమైన మార్పును ఇది స్పష్టంగా తెలియజేస్తోందని మార్కెట్ విశేషకులు పేర్కొన్నారు.

# తిరుగులేని శక్తిగా భారత్

## అమెరికా మ్యాగజైన్ వెల్లడి



గత కొన్నేళ్లుగా భారత ఆర్థికవ్యవస్థ అత్యంత వేగవంతమైన వృద్ధిని సాధిస్తోంది. ముఖ్యంగా మనదేశ ఆర్థిక వృద్ధిని ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో అమెరికాకు చెందిన మ్యాగజైన్ 'వాషింగ్టన్ ఎగ్జామినర్' భారత్‌కు సంపన్న దేశంగా ఎదిగే సామర్థ్యం అత్యధికంగా ఉందని అభిప్రాయపడింది. భారత ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే 2047 నాటికి ఇది సాధ్యమని మ్యాగజైన్ తన నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా ప్రపంచదేశాలు భారత్‌ను ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా చూస్తున్నాయని వెల్లడించింది. వాషింగ్టన్ ఎగ్జామినర్ నివేదిక కీలక అంశాలను ప్రస్తావించింది. ప్రధానంగా గడిచిన రెండు దశాబ్దాలను పరిగణలోకి తీసుకుని, 2003 నుంచి దేశ ఆర్థికవ్యవస్థ సగటు వార్షిక వృద్ధి రేటు 7 శాతానికి పైగా ఉందని పేర్కొంది. రాబోయే మరో 20 ఏళ్ల వరకు ఇదే వృద్ధి వేగాన్ని కొనసాగిస్తే దేశ తలసరి జీడీపీ 15,000 డాలర్లను దాటుతుంది. తద్వారా భారత్ అధిక-ఆదాయ పరిమితిని దాటేస్తుంది. దీనివల్ల భారత్ మిడిల్-ఇన్‌కమ్ ట్రాప్ నుంచి బయటపడుతుంది. ఈ స్థాయి వృద్ధితో మధ్య-ఆదాయ ట్రాప్‌లో చిక్కుకున్న బ్రెజిల్, దక్షిణాఫ్రికా, తుర్కియే వంటి ఆర్థిక వ్యవస్థలను భారత్ అధిగమించే అవకాశాలు ఉన్నాయి. భారతదేశ వృద్ధి అవకాశాలకు అనుకూలంగా అధిక జనాభా, పెరుగుతున్న సాంకేతికత వినియోగం, పాలసీలు వంటివి మద్దతునిస్తున్నాయని వాషింగ్టన్ ఎగ్జామినర్ తెలిపింది. ముఖ్యంగా యువత భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. అమెరికా, చైనాల కంటే భారత్‌లో ఎక్కువ యువత ఉంది. వచ్చే దశాబ్దాల్లో గణనీయమైన సంఖ్యలో యువత శ్రామిక శక్తిలో ప్రవేశించనుంది. దీనివల్ల ఉత్పాదకత పెరుగుతుంది. ఈ ధోరణి పటిష్టమైన దేశీయ మార్కెట్‌ను ఇస్తుంది. వృద్ధి కోసం ఎగుమతులపై ఆధారపడే పరిస్థితి ఉండదు. ఈ ప్రయోజనాలను పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ప్రస్తుతం దేశంలో రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, లాజిస్టిక్స్ కారిడార్ల వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఫలితంగా దేశంలో మరింత సమర్థవంతమైన రవాణా వ్యవస్థ సరఫరాను బలోపేతం చేస్తుందని నివేదిక వివరించింది.

# అమెరికాకు నిలిచిన మసాలా ఎగుమతులు



అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధోన్మాదం భారత ఎగుమతులను తీవ్ర ప్రభావితం చేస్తోంది. భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతులు స్తంభించాయి. భారత్ నుండి ఏటా సుమారు 500 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.4700 కోట్లు) విలువైన మసాలా దినుసులు అమెరికాకు ఎగుమతి అవుతుండగా.. ప్రస్తుత అనిశ్చితి వల్ల అక్కడి కొనుగోలుదారులు కొత్త ఆర్డర్లు ఇచ్చేందుకు వెనుకాడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏటా నవంబర్ నెలలో ఎగుమతిదారులు, కొనుగోలుదా రులు ప్రాథమిక ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం షిప్పింగ్ మార్గాల్లో అంతరాయం, పెరిగిన బీమా ప్రీమియంలు, యుద్ధ రిస్క్ సర్‌ఛార్జీల కారణంగా కొనుగోలుదారుల నుండి ఎటువంటి స్పందన రావడం లేదని ఎగుమతిదారులు వాపోతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మసాలా దిగుమతుల సాగు విస్తీర్ణం 5.09 మిలియన్ హెక్టార్లకు లేదా 1.4 శాతం పెరిగి ఉత్పత్తి 12.99 మిలియన్ టన్నులకు చేరుకున్నప్పటికీ, ఎగుమతులు నిలిచిపోవడంతో దేశీయంగా మిగులు నిల్వలు పెరిగి ధరలు పడిపోయే ప్రమాదం ఉందని ఈ రంగం నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మిరియాలు, యాలకులు, మిరపకాయలు, ధనియాలు, కరివేపాకు పొడి వంటి ఉత్పత్తుల ఎగుమతులపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. యుద్ధం కారణంగా సముద్ర మార్గాల్లో రవాణా ఖర్చులు భారీగా పెరగడం మరియు కంటైనర్ల కొరత ఏర్పడటంతో ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్లను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. "యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి అమెరికా కొనుగోలుదారుల నుండి ఎటువంటి ఆర్డర్లు లేవు. ఇది ఎగుమతిదారులలో ఆందోళన కలిగిస్తోంది. అనిశ్చితి, రవాణా ఇబ్బందుల వల్ల రైతులు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి" అని ఓ ఎగుమతిదారు తెలిపారు.

## స్పోర్ట్స్

# వైభవ్‌పై డివిలియర్స్ ప్రశంసలు!

## ఆర్సీబీ స్టార్ షాకింగ్ కామెంట్స్



పద్నాలుగేళ్ల వయసులోనే క్రికెట్ ప్రపంచంలో అద్భుతాలు చేశాడు వైభవ్ సూర్యవంశీ. ఇటు ఐపీఎల్‌లో.. అటు భారత అండర్-19 క్రికెట్ జట్టు తరఫునా సత్తా చాటాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో విధ్వంసకర శతకంతో అతి పిన్న వయసులో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన ఈ బిహారీ పిల్లాడు.. అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లో 80 బంతుల్లోనే 175 పరుగులు చేశాడు. తద్వారా భారత్ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించిన వైభవ్‌ను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఇక ఇటీవలే పదిహేనో వసంతంలో అడుగుపెట్టిన వైభవ్.. ఐపీఎల్-2026లో రాజస్తాన్ రాయల్స్ తరఫున మరోసారి సత్తా చాటేందుకు సన్నద్ధమయ్యాడు.

**అతడొక గొప్ప ఆటగాడు**

ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ (ఝుఱఎష్ట్రుజ రాబతీఝుఝుఅంష్ట్రఱ) గురించి సౌతాఫ్రికా బ్యాటింగ్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ చేసిన వ్యాఖ్యలు.. అందుకు ప్రతిగా టీమిండియా స్టార్, ఆర్సీబీ ఆటగాడు జితేశ్ శర్మ (జీఫ్‌వంష్ట్ర రాష్ట్రుతీఝు) బదులిచ్చిన తీరు వైరల్‌గా మారింది. "అతడొక గొప్ప ఆటగాడు. అండర్-19 క్రికెట్‌లో అతడి ఆట తీరును నేను గమనించాను. ఐపీఎల్‌లాంటి పెద్ద టోర్నీలో ఆడిన తర్వాత అదే స్థాయిలో.. అవే ప్రమాణాలు పాటిస్తూ ముందుకు సాగడం అందరికీ సాధ్యం కాదు. అయితే, వైభవ్ సూర్యవంశీ మాత్రం వరల్డ్‌కప్ టోర్నీలో అంతే ప్రొఫెషనల్‌గా, భయం లేకుండా ఆడటం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది.

**ప్రొఫెషనల్‌గా ఎదుగుతాడు**

ఆ వయసుకే అతడు అంతగా పరిణతి చెందిన తీరు నన్ను ఆశ్చర్యపరిచింది. ఎక్కడ ఆడుతున్నా తన గేమ్‌ప్లాన్‌కు కట్టుబడి ఉంటాడు. తను తనలాగే ఆడతాడు. వేరే వాళ్లను అనుకరించే ప్రయత్నం చేయడు. బౌలర్లను గౌరవిస్తాడు. చెత్త బంతుల్ని మాత్రం అస్సలు వదిలిపెట్టడు. అతడొక గొప్ప ప్రొఫెషనల్‌గా ఎదుగుతాడు" అని డివిలియర్స్ ప్రశంసలు కురిపించాడు.

అయితే, ఇందుకు జితేశ్ శర్మ బదులిస్తూ.. "అతడు అస్సలు ప్రొఫెషనల్ కాదు. నేను ఈ మాట కచ్చితంగా చెప్పగలను" అంటూ సరదాగా కామెంట్ చేశాడు. "అందరూ అతడిని ప్రొఫెషనల్ అనుకుంటారు. మైదానంలో అతడు ఎలా ఉంటాడన్నది పక్కనపెడితే.. మైదానం వెలుపల మాత్రం అస్సలు చెప్పిన మాట వినడు. రాత్రివేళ ఐస్‌క్రీమ్ తినొద్దని నేను ఎంతగానో మొత్తుకున్నా.

**చెప్పిన మాట అసలే వినడు**

అయినా అతడు నా మాట వినలేదు. ఈ విషయంలో అతడు ఎప్పుడూ ఎవరి మాటా వినడు" అని జితేశ్ శర్మ వైభవ్‌కు ఉన్న అలవాటు గురించి డివిలియర్స్‌కు చెప్పాడు. కాగా చిన్న వయసు కాబట్టి ఐస్‌క్రీమ్ పట్ల వైభవ్‌కు ఆ మాత్రం ఇష్టం ఉండటం సహజమే. అయితే, ప్రొఫెషనల్ క్రికెటర్‌గా ఎదిగే క్రమంలో డైట్ పాటిస్తూ జీవనశైలిని మెరుగుపరచుకుంటేనే ఫిట్‌గా ఉండి.. అనుకున్న శిఖరాలకు చేరుకోగలడనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఏసీసీ ఎమర్జింగ్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో భారత జట్టుకు జితేశ్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించగా.. వైభవ్ సూర్యవంశీ అందులో సభ్యుడిగా ఉన్నాడు.

### ధోనీ కీపింగ్.. మురళీధరన్ వర్సెస్ శాంసన్..
### ఏం జరిగిందో చూడండి



చెన్నై: ఈ యేటి ఇండియన్ ప్రీమియర్ లీగ్ మరో 5 రోజుల్లో ప్రారంభంకానున్నది. అయితే ఆ సీజన్ ప్రారంభానికి ముందు.. చెన్నైలోని చిదంబరం స్టేడియంలోలో సీఎస్కే జట్టు ఫ్యాన్ ఎంగేజ్మెంట్ ఈవెంట్‌ను ఆర్గనైజ్ చేసింది. చెన్నై సూపర్ కింగ్స్ తన తొలి మ్యాచ్‌ను గౌహతితో రాజస్థాన్ రాయల్స్‌తో ఆడనున్నది. అయితే ఆదివారం చెపాక్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చెన్నై మాజీ ప్లేయర్లతో పాటు ప్రజెంట్ ప్లేయర్లు క్రికెట్ అభిమానుల్ని థ్రిల్ చేశారు. లెజెండరీ బౌలర్ ముత్తయ్య మురళీధరన్, సీఎస్కే ప్లేయర్ ధోనీ, సంజూ శాంసన్ మైదానంలో హల్ చల్ చేశారు. చెన్నై జట్టుకు కొత్తగా రిక్రూట్ అయిన శాంసన్.. మురళీధరన్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. ఆ ఓవర్‌కు ధోనీ కీపింగ్ చేశాడు. అయితే తొలి రెండు బంతుల్ని డిఫెన్స్ ఆడిన శాంసన్.. ఆ తర్వాత భారీ హిట్‌కు ప్రయత్నించాడు. ముందుకు వచ్చి ఆ బంతిని కొట్టబోయాడు. కానీ శాంసన్ బ్యాట్ నుంచి బంతి మిస్సైంది. కీపర్ ధోనీ ఆ బంతిని అందుకుని స్టంప్ చేయబోయాడు. కానీ స్టంప్స్‌ను కొట్టకుండా కావాలని మిస్ చేశాడు. ఇక ఆ తర్వాత బంతిని కూడా శాంసన్ కనెక్ట్ చేయలేకపోయాడు. ఇక ఫైనల్ బంతికి మాత్రం భారీ సిక్సర్ కొట్టాడు. ఆ బంతి స్టాండ్స్‌లోకి వెళ్లి పడింది. దీంతో చెపాక్ మైదానంలోని ప్రేక్షకులు ఫుల్ చీర్స్ కొట్టారు. ఆ ఘటనకు చెందిన వీడియో వైరల్ అవుతోంది.

### పాక్ ఆటగాడికి
### ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డు



టీ20 ప్రపంచకప్-2026లో అద్భుత ప్రదర్శన కనబరిచిన పాకిస్తాన్ యువ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఫిబ్రవరి నెలకు గానూ ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా ఫర్హాన్ ఎంపికయ్యాడు. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్, అమెరికా పేసర్ షాడ్లీ వాన్ షాల్క్‌విక్‌లను వెనక్కి నెట్టి ఫర్హాన్ ఈ అవార్డును కైవసం చేసుకున్నాడు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో పాకిస్తాన్ సెమీస్‌కు చేరడంలో విఫలమైనప్పటికి.. సాహిబ్జాదా ఫర్హాన్ మాత్రం దుమ్ములేపాడు. ఒక్క భారత్‌పై తప్ప ప్రతీ మ్యాచ్‌లోనూ అతడు బ్యాట్ ఝులిపించాడు. నమీబియా, శ్రీలంకపై సెంచరీలతో అతడు చెలరేగాడు. తద్వారా ఒకే టీ20 ప్రపంచకప్‌లో రెండు సెంచరీలు బాదిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. మొత్తంగా 383 పరుగులు సాధించి, ఒకే టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లిని అతడు అధిగమించాడు. ఈ క్రమంలోనే అతడికి ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఫర్హాన్ కంటే ముందు బాబర్ ఆజం, ఫఖర్ జమాన్, నోమన్ అలీ, హసన్ అలీ వంటి పాక్ ఆటగాళ్లు ఈ ఐసీసీ అవార్డును సొంతం చేసుకున్నారు. బాబర్‌కు అయితే అత్యధికంగా మూడు సార్లు ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఇక మహిళల విభాగంగాలో భారత స్టార్ ఆల్‌రౌండర్ అరుంధతి రెడ్డి ఈ అవార్డు వరించింది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అరుంధతి మొత్తం 8 వికెట్లు పడగొట్టింది. ఆసీస్‌తో టీ20 సిరీస్‌ను సొంతం చేసుకోవడంలో అరుంధతిది కీలక పాత్ర.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-
506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ RNI :TEL TEL / 2023/ 84132